వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 06, జూన్ 2024 16 పేజీలు

# మహిళాశక్తి పథకంతో మహిళల ఆర్థిక ప్రగతి పెంచాలి



16 పేజీలో

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నందున అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం కింద రుణాలను మంజూరు

2 లో..



# విత్తనం

- మన్యంలో డీలర్ పెత్తనం...
- బ్రాండెడ్ విత్తనాల పేరుతో డీలర్ల దందా
- విత్తనాల రేట్లు పెంపుపై కొరవడిన ప్రభుత్వ నియంత్రణ
- అక్షరం ముక్కరాని అమాయకులే వారికి పెట్టుబడి

ములుగు క్రైం, ప్రభాతవార్త:

ములుగు జిల్లాలో బ్రాండెడ్ విత్తనాల పేరుతో విత్తన డీలర్ల దందా కొన్ని సంవత్సరాలుగా పెట్రేగిపోతోంది. గత ప్రభుత్వం విత్తనాల అమ్మకాలపై సరైన దృష్టి సారించకపోవడంతో జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం అండదండలతో ఏజెన్సీ ప్రాంతాల్లో విత్తనాల కంపెనీల డీలర్లకు మరింత కొమ్ములు వచ్చాయి. వర్షాలు కురుస్తుండటంతో ఇప్పటకే 95శాతం రైతులు వరి, పత్తి, మిరప వంటి పంటలు సాగుకు సంబంధించిన విత్తనాలు అధిక ధరకే కొన్నారు. సన్నవడ్ల సాగుకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులు ఎక్కువగా సన్న వడ్ల రకాల

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

2 లో..



- ముగ్గురు అక్కడిక్కడే మృతి
- మరో ముగ్గురు పరిస్థితి విషమం

దంతాలపల్లి, ప్రభాతవార్త:

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్లే మార్గంలో జాతీయ రహదారి మీద శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. దంతాలపల్లి మండలం చారి తండా శివారులో ఆటోను కారు ఢీ కొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. దీంతో రాకపోకలు స్థంబించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదాలకు గల కారణాలను

# అభివృద్ధి వైపు.. అడుగులు వడివడిగా

- బస్సుడిపో నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ముంపు ప్రాంతాల్లో ముందస్తు పునరావాస చర్యలు చేపట్టాలని సూచన
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

16 పేజీలో

ములుగు జిల్లా ప్రభాతవార్త:

అంతరాష్ట్ర సరిహద్దులను కలుపుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి మైలురాయిగా నిలిచే ఏటూరునాగారం బస్‌డిపో నిర్మాణం కల అతి త్వరలో సహకారం అయ్యే దిశగా అడుగులు పడుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా



8 లో..



# ముందుకు సాగని ఖరీఫ్ సాగు

- ఆశించిన స్థాయిలో కురువని వానలు
- దుక్కులు సిద్ధం చేసిన రైతన్నలు
- రుతుపవనాల వైపు రైతుల ఎదురుచూపులు

పరకాల- ప్రభాతవార్త

జూన్ మొదటి వారంలో రుతుపవనాల ప్రభావం భాగానే కనిపించింది. ఒక మోస్తారు వర్షాలు కురిశాయి. దీంతో ఖరీఫ్‌కు రైతులు సన్నద్ధమయ్యారు. ఆ తర్వాత రుతుపవనాల ప్రభావం అంతగా కనిపించకపోవడంతో పొలాలు సిద్ధం చేసుకున్న రైతన్నలు ఆందోళన చెందు తున్నారు. రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఏడాది జులై ప్రారంభమైన వర్షాలు ఈ ఏడాది మాత్రం జులై రెండవ వారం గడుస్తున్నా కూడా వర్షాలు జాడ లేవు. అయినా చినుకు జాడలేదు. ఎండలు మాత్రం తగ్గడం లేదు. వాతావరణ శాఖ రెండో వారంలో భారీ వర్షాలు

# సొంత గూటికి సారయ్య



- కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్వరాజ్ సారయ్య
- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక
- బీఆర్‌ఎస్ కు వరుస షాకులు
- వరంగల్ తూర్పులో కారు ఖాళీ..
- రసవత్తరంగా వరంగల్ రాజకీయం

9 పేజీలో

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త

బీఆర్ ఎస్‌కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బ



# విత్తనం

**మొదటి పేజీ తరువాయి**

విత్తనాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఇదే ఆసరాగా చేసుకుని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విత్తన డీలర్లు విత్తనాలు విక్రయించే సమయంలో ప్రైవేటు కంపెనీలు బ్రాండ్ల పేరిట ధరలను పెంచేశాయి. 25,30 కిలోల బస్తాల సర్టిఫైడ్ వరి విత్తనాలను అమాయక ఆదివాసీ గిరిజన రైతులకు అదనంగా రూ.100 నుంచి రూ.120కి విక్రయిస్తున్నా ప్రశ్నించే వారే కరవయ్యారు. కొన్ని రకాల సంకరజాతి వరి విత్తనాలు సాగుచేసి దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయిన రైతులు మంగపేట, గోవిందరావుపేట, వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఉన్నారు. విత్తన ఎంపిక నుంచి పంట మార్పిడి వరకు ఆరుగాలం కష్టపడి పండించిన సరైన దిగుబడి రాక పురుగుమందుల దుకాణదారులకు తమ పొలాలు తాకట్టు పెట్టిన సందర్భాలు ఏజెన్సీ ప్రాంతంలో కోకొల్లలు ఉన్నాయి. పత్తి విత్తనాలు మినహా మిగతా పంటల విత్తనాల విక్రయాలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో సంబంధిత దుకాణాల యజమానులు అడ్డగోలు ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. విత్తనాలపై ప్రభుత్వ రాయితీ కూడా లేకపోవడం, విత్తనాల ప్యాకెట్లపై ఎమ్మార్పీ ధరలు అధికంగా ఉండటంతో, ఎమ్మార్పీ ధరను మించి కొన్ని చోట్ల కొన సాగుతున్న అమ్మకాలతో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులపై అదనపు భారంపడి, సాగు ప్రారంభదశలోనే ఆర్థికంగా చిత్తవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బ్రాండెడ్ పేరుతో విత్తన వ్యాపారం చేస్తున్న డీలర్లకు వ్యవసాయంపై అంతగా అవగాహన లేని, నిరక్షరాస్యులైన గిరిజన గూడాల ప్రజలే లక్ష్యంగా అమ్మకాలు సాగిస్తున్నారు.

**- అధిక ధరలకు విత్తనాల అమ్మకాలపై**

**రూ.5కోట్లకు పైగా అన్నదాతకు భారం**

ములుగు జిల్లాలో అత్యధికంగా సుమారు లక్షా 12వేల ఎకరాలకు పైగా వరిసాగు చేస్తున్నారు. పత్తి పంట సుమారు 30వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వరి, పత్తి పంటలకు సంబంధించి రైతులు విత్తనాలు కొనుగోలు చేసి పంట సాగు ప్రారంభించేశారు. మిర్చి పంట సుమారు 26వేల ఎకరాలకు పైగా సాగు చేస్తారని అంచనా ఉంది. దీన్ని ఆసరాగా చేసుకొని విత్తన కంపెనీలు గతేడాది కంటే ప్రస్తుత సీజన్‌లో సర్టిఫైడ్ విత్తనాల ధరలను పెంచాయి. ఏటా ఆయా కంపెనీలు విత్తనాల ధరలను పెంచి తమపై ఆర్థిక భారం మోపుతున్నాయని రైతులు వాపోతున్నారు. డిమాండ్ ఉన్న విత్తనాలను స్టాక్ లేదు అంటూనే అధిక ధరకు విక్రయిస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే పెరిగిన ధరల కారణంగా ములుగు జిల్లా రైతులపై వరి, పత్తి, మిరప విత్తనాల కొనుగోళ్ల ద్వారానే రూ.5కోట్ల అదనపు భారం పడుతోంది.

**-రాయితీ రాక .... గత్యంతరం లేక ...**

గతంలో కొన్ని రకాల విత్తనాలను 50శాతం రాయితీపై అందించిన గత ప్రభుత్వాల ఆనవాయితీని టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆటకెక్కించింది. రైతుబంధు, రుణమాఫీ వంటి పథకాల పేర్లతో రైతులకు ఇచ్చే విత్తనాల రాయితీని రద్దు చేసింది. కొన్నేళ్లుగా జనుము, జీలుగ(పచ్చిరొట్ట) విత్తనాలను మాత్రమే పంపిణీ చేస్తోంది. దీంతో రైతులు రాయితీ రాక గత్యంతరం లేక ప్రైవేటు డీలర్ల వద్ద విత్తనాలను పూర్తి ధరకు కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీన్ని ఆసరాగా చేసుకుని వివిధ సీడ్ కంపెనీలు సన్నరకాలు, మధ్యస్థ రకాలు, సంకర వరి వంగడాల విత్తన రకాలను ఇష్టారీతిన ధరలు పెంచి ప్రైవేటు డీలర్ల ద్వారా ఇప్పటికే విక్రయించారు. మంగపేట, ఏటూరు నాగారం, గోవిందరావుపేట, వాజేడు, వెంకటాపురం మండలాల్లో వలస కొత్తికోయలు కొన్ని చోట్ల పోడు భూముల్లో వెదజల్లే పద్ధతిలో వరిసాగు, పత్తి పంట సాగు చేస్తున్న ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక ధరలకు పలు రకాల విత్తనాలు వారికి విక్రయించి నట్టు సమాచారం ఉంది. గ్రామాల్లో ఉన్న విత్తన డీలర్లతో కిందిస్థాయి వ్యవసాయశాఖ సిబ్బంది సహకరిస్తున్నారనే ఆరోపణలు ములుగు జిల్లా వ్యాప్తంగా గుప్పు మంటున్నాయి. క్షేత్రస్థాయిలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి దృష్టి సారిస్తే విత్తనాల అమ్మకాలపై మన్యంలో డీలర్ల పెత్తనం అంతమవుతుందని సన్నకారు, చిన్నకారు, గిరిజన రైతులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి మొరపెట్టు కుంటున్నారు.

## రీజనల్ డైరెక్టర్‌ను కలిసిన మినిస్టీరియల్ ఉద్యోగుల జెఏసి

*పోచమ్మ మైదాన్, జూలై 05, ప్రభాతవార్త*



కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రమోషన్లు, సీనియారిటీ ప్రాతిపదికన నింపడంతో పాటు బదిలీలు కూడా పారదర్శకంగా చేపట్టాలని శ్రీషాహిద్ మసూద్, వరంగల్ రీజియన్ రీజనల్ డైరెక్టర్ కం అప్పిలేట్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. ఈకార్యక్రమంలో జెఏసి అధ్యక్షులు పి.గౌరి శంకర్, మినిస్టీరియల్ ఉద్యోగులు, సూపరిటెండెంట్ బాకం సంతోష్ కుమార్, జారతి అనిల్ కుమార్, ఆనంద్, బండారి రవి, ఉద్యోగులు, అయిత సుఖద, రజిత, సందీప్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు,మద్యం సేవించి...మృతిచెందిన సంఘటనపై విచారణ..!

*నర్సంపేట,జూన్ 5, ప్రభాతవార్త*



మండలంలోని రామన్నగూడెం పుట్టిన రోజు వేడుకల్లో మద్యం,కల్లు సేవించి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటనపై శుక్రవారం వరంగల్ ఎక్సైజ్ కమీషనర్ నాగేందర్‌రావు విచారణ చేపట్టారు.గత నెల 10న నిర్వహించిన పుట్టిన రోజు వేడుకల వేడుకల్లో శ్రవణ్,రహీంపాషా,ఉపేంద్రాచారీతోపాటు కొంతమంది స్నేహితులతో కలిసి కల్లుతాగారు,వారం రోజుల తరువాత అస్వస్థతకు గురై జ్వరం రాగ మహబూబాబాద్ హస్పటల్‌కు వెళ్ళగా డాక్టర్లు పరిశీలించి కామెర్లు ఐనట్లు నిర్దారించారు.కామెర్లు తక్కువ కాకపోవడంతో ప్రభావం కిడ్నీపై పడిందని డాక్టర్లు చెప్పడంతో వారి సూచన మేరకు ఖమ్మం,హైదరాబాద్‌లోని వేర్వేరు అస్పత్రుల్లో అడ్మిట్ అయ్యారు.పరిస్థితి విషమించడంతో శ్రవణ్,రహీంపాషాలు మృతి చెందారు.మూడవ వ్యక్తి ఉపేంద్రచారి కూడ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కామెర్లు అయ్యాయని తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పడంతో హైదరాబాద్ అపోలో అడ్మిట్ అయ్యి అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.కాగ కల్లుతాగి అస్వస్థతకు గురికావడం కల్లులో ఏమైనా కలిపారా,కల్తీ కల్లుతాగడం వలన చనిపోయారా..! అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టారు.మృతి చెందిన యువకుల కుటుంబ సభ్యులు ఆరోజు వేడుకల్లో పాల్గొన్న మిగితా స్నేహితులతో మాట్లాడి వివరాలు సేకరించారు.అనంతరం కల్లుతాగిన ప్రదేశాన్ని పరిశీలించి గీతా కార్మికులను ఎక్వైరీ చేశారు.గ్రామంలో ఉనన గీతా కార్మికుల వద్ద కల్లు శాంపిల్స్ సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ ప్రవీణ్,తొర్రూరు సిఐ సంజీవ,ఎన్‌ఫోర్సుమెంట్ సిఐ నాగయ్య,ఎస్సై రజిత,ఎక్సైజ్ ఎస్సై తిరుపతి,స్థానిక ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మహిళా మృతి : ఎస్సై

*నర్సంపేట,జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో పెట్రోల్ బాటిల్ తీస్తుండగా అందులోని కొన్ని పెట్రోలు చుక్కలు స్విచ్‌బోర్డుపై పడటంతో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి మహిళాకు అంటుకోగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు.శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో కందుకూరి స్రవంతి (34) కిరాణం షాపు నిర్వహిస్తున్న క్రమంలో షాపులో పెట్రోలు,డీజిల్ అమ్ముతుంది.తేది 04.06.2024 రోజున పెట్రోలు అమ్ముతుండగా బాటిల్ చేతిలో నుండి కిందపడి పెట్రోల్ చుక్కలు అక్కడే ఉన్న ఎలక్ట్రిక్ స్విచ్‌బోర్డుపై పడి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి కిరాణం షాపులో పెట్రోలు,డీజిల్ నిల్వ ఉండటం వలన మంటలు అధికమై స్రవంతికి కూడ మంటలు అంటుకుని తీవ్రగాయాలు కాగ మహబాబ్,ఖమ్మం,హైదరాబాద్‌లో చికిత్స పొందుతు శుక్రవారం ఉస్మానియా అస్పత్రిలో మృతిచెందినట్లు తెలిపారు.మృతురాలు భర్త రాజమౌళి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

*నర్సంపేట,జూన్ 5, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిపాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి రామ్మోహన్‌రావు అన్నారు.శుక్రవారం మండలంలోని నోకియాతండా,అమర్‌సింగ్ తండ,గొల్‌బోడ్డా తండాల పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఎచ్ఎంలు,ఉపాధ్యాయులు,సిఆర్‌పి శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓ వీరాభిమాని శపథం

### నెరవేర్చిన వైనం

*ఇనుగుర్తి,జూలై 5, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రావాలని,ఇటీవల జరిగిన ఎంపి ఎన్నికల్లో మహబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బలరాంనాయక్ గెలువాలని,గెలిస్తే గుండు గీపించుకుంటామని ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ ఓ వీరాభిమాని గుండు గీపించుకుని ప్రతిజ్ఞ నెరవేర్చిన అరుదైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి బాబురావు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని,ఎంపి ఎన్నికల్లో మహబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బలరాంనాయక్ గెలువాలని,గెలిస్తే తలనీలాలు ఇచ్చి(గుండు)గీపించుకుంటామని ప్రతిజ్ఞ చేసిన క్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ జిల్లా నాయకులు బాబురావు మండల,గ్రామపార్టీ నాయకుల సమక్షంలో ప్రతిజ్ఞ నెరవేర్చి ఆశ్చర్యపర్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా కోఆర్డినేటర్ బైరు అశోక్‌గౌడ్, తమ్మడపల్లి కుమార్,చిన్నాల కట్టయ్య,గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి,దేవులపల్లి వెంకన్న,మామిడి జనార్ధన్,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,రాము.సలీం,శీలం రాజిరెడ్డి,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ కాలనీ సమస్యలు తీర్చండి

**- ఎమ్మెల్యే, ఎంపీలకు కాలనీవాసుల వినతి**

*వరంగల్, జూలై 5 ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని మణికంఠ కాలనీలో నెలకొన్న సమస్యలు తీర్చాలని శుక్రవారం మణికంఠ కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు వరంగల్ ఎంపీ కడియం కావ్యలను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా కాలనీ అధ్యక్షుడు పోతు చంద్రశేఖర్ మాట్లాడుతూ మణికంఠ కాలనీలోరోడ్లు డ్రైనేజీ, లైటింగ్స్ తదితర సమస్యలను తీర్చాలని ఎమ్మెల్యే నాగరాజు ఎంపీ కావ్యలను కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మణికంఠ కాలనీ అధ్యక్షుడు పోతు చంద్రశేఖర్ ఉపాధ్యక్షుడు హనుమండ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఒడెల తిరుపతి, కోశాధికారి కంచ మహేందర్, ప్రతినిధులు వెలిశాల రమేష్‌బాబు, సూరినేని దేవేందర్‌రావు, నల్ల వెంకటేశ్వర్లు, ఆకుతోట రమేష్, కంచరవి, భరత్, మాధవరావు, మణికంఠ కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు కంచ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా సందీఫ్

*నెల్లికుదురు,జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సూర సందీఫ్‌ను వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా నియామకం చేసినట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూనతంగా ఎన్నికైన సందీఫ్ మాట్లాడుతూ....మండలంలోని వడ్డెరల సంక్షేమం కోసం పాటుపడ్తామన్నారు.ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి సహాకారంతో కమ్యునిటీహాల్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు.తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లుతోపాటు జిల్లా,మండల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలి



గూడూరు, జూలై 5, (ప్రభాతవార్త)

ఈ విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా విద్యాధికారి రామారావు సంబంధిత ఉపాధ్యాయులను కోరారు. గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలను డిఇఒ శుక్రవారం సందర్శించారు. ఆరోజు ఉదయం ప్రార్థనా సమయానికి పాఠశాలకు వెళ్లిన డిఇఒ ప్రెయర్‌లో పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి రిజల్ట్స్‌కు సంబంధించిన అంశాలపై పలు సూచనలు చేసారు. గత విద్యా సంవత్సరం 9వ తరగతిలో ఉత్తీర్ణత సాధించకుండా ఉన్న విద్యార్థులను ప్రోత్సహించే సలహాలు ఇవ్వారు. విద్యార్థులకు పరీక్షల్లో వచ్చే గ్రేడుల గురించి వారికి అవగాహన కలిగించేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించాలన్నారు. గ్రేడ్ వివరాలతో ఉన్న షీట్స్‌ను తరగతి గదుల గోడలకు అంటించాలన్నారు. ఎస్ఎస్సి విద్యార్థులకు క్రమం తప్పకుండా స్లిప్ టెస్టులు నిర్వహించి వారు 10 జిపిఎ సాధించే విధంగా సిద్ధం చేయాలన్నారు. తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా ఉపాధ్యాయులు వారిలో ప్రేరణ కలిగించాలన్నారు. ఈ సంవత్సరం కనీసం 20 మంది విద్యార్థులు ఈ పాఠశాల నుండి 10 జిపిఎ సాధించాలని కోరారు. హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయ బృందంతో మాట్లాడి పలు సూచనలు చేసారు.

## ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారి



గూడూరు, జూలై 5, (ప్రభాతవార్త)

సీజనల్ వ్యాధుల నివారణ చర్యలో భాగంగా వైద్యశాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలలో భాగంగా మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు అయోధ్యాపురం పిహెచ్సి వైద్యాధికారిణి యమున ఆధ్వర్యంలో సిబ్బంది ఆశ్రమ పాఠశాలను సందర్శించి వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలకు చెందిన 67 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని, ఇందులో ఇద్దరు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి ఆర్డీటి టెస్టులు నిర్వహించినట్లు వైద్యాధికారిణి తెలిపారు. శిబిరం సందర్భంగా మలేరియా, డెంగి కారక దోమల నివారణ కొరకు పాఠశాల తరగతి గదులు, హాస్టల్ గదుల్లో దోమలమందు పిచికారి చేయించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని పాఠశాల నిర్వాహకులకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో పల్లె దవాఖాన వైద్యుడు రేష్, హెచ్‌డబ్ల్యుఒ సురేందర్, పిహెచ్ఎన్ కోమల, హెచ్ఇఒ లోక్య, సూపర్‌వైజర్స్ గణేష్, అరుణ, హెచ్‌వి సర్దార్‌బాబు, ఎఎన్ఎంలు కవిత,

# పోడు రైతుల ఇబ్బందులు తొలిగించాలి



గూడూరు, జూలై 5, (ప్రభాతవార్త)

పోడు భూములకు హక్కు పత్రాల జారీ గురించి నెలకొని ఉన్న ఇబ్బందులను వెంటనే తొలిగించే దిశగా చర్యలు చేపట్టాలని సిపిఐఎంఎల్ ఎన్డీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేసారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో శుక్రవారం అక్కడి పోడు రైతులతో మాట్లాడి ఆ తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూములకు హక్కు పత్రాల జారీ కొరకు గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తులు పెట్టుకున్న రైతులు తమ భూములను సర్వే చేయించిన తర్వాత ప్రభుత్వం జారీ చేసిన హక్కు పత్రాల్లో అనేక తప్పులు దొర్లి సంబంధిత రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆ ఇబ్బందులను తొలిగించే అవకాశం ఉన్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారన్నారు. దాని వల్ల పోడు రైతులకు హక్కు పత్రాలు ఉండి కూడా ప్రభుత్వం నుండి రైతుబంధు పథకం కింద లబ్ది పొందలేని దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు. మచ్చర్ల గ్రామంలో 20 మంది పోడు రైతులు ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా అటవీ అధికారులు సమగ్ర విచారణ జరిపి పోడు రైతులకు న్యాయం చేయాలన్నారు. లేని తీరుకు తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కొట్టం అచ్చన్న, గజ్జి లింగన్న, అడ్డూరి వెంకన్న, కాడబోయిన నర్సయ్య, సమ్మయ్య, వెంకన్న, రామనాథం, యాకయ్య, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి నర్సయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సాల్ టొప్పో

గంగారం, జూలై 5, (ప్రభాతవార్త)

మండలంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను బలోపేతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సూచించారు. సంపూర్ణత అభియాన్ పథకం (నీతి అయోగ్) అమలుకు సంబంధించి గంగారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పథకం అమలులో భాగంగా మూడు నెలల వ్యవధిలో క్షేత్ర స్థాయిలో అన్ని ప్యారామీటర్లలో లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతువేదిక ఆవరణలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. అంతకు ముందు కస్తూర్బా, గిరిజన సంక్షేమ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. గ్రాగు నీరు, మరుగుదొడ్లు, కరెంట్ సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంగణంలో వైద్యఆరోగ్యశాఖ, స్త్రీశిశు సంక్షేమశాఖ, వ్యవసాయశాఖ, ఐకెపి తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్య, వైద్యం, అంగన్వాడీ సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులను, పిల్లలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ నర్మద, డిఎఒ అభిమన్యుడు, హార్టికల్చర్ ఎడి మరియన్న, డిపిఒ హరిప్రసాద్, డిడబ్ల్యుఒ వరలక్ష్మి, డిప్యూటి డిఎంహెచ్ఒ అంబరీష, ఎంపిడిఒ అప్పారావు, ఎబిఎఫ్ శ్రీనాథ్ పాల్గొన్నారు.






# ప్రహరీ గోడ నిర్మించారు

## 'వార్త' ప్రభావం


గూడూరు, జూలై 5, (ప్రభాతవార్త)



స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనసముదాయానికి సంబంధించి ఒక పక్క అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ గోడ నిర్మాణం ఎట్టకేలకు పూర్తి చేసారు. ఈ భవన సముదాయం చుట్టు మూడు వైపులా ప్రహరీ గోడ ఉండి ఒకవైపు లేకుండా ఉన్న పరిస్థితిపై 'ఒక పక్క ఫుల్...మరో పక్క నిల్' అన్న శీర్షికన మే 28న 'వార్త' ప్రచురించిన కథనంతో ఎట్టకేలకు ప్రహరీగోడ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గోడ నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ అంతా సిద్ధం చేసుకున్న తర్వాత వారం రోజుల క్రితం నిర్మాణ పనులు మొదలు పెట్టి గోడ పూర్తి చేసారు. మండల పరిషత్ కార్యాలయ భవన సముదాయానికి పడమర దిక్కున జాతీయ రహదారి వైపు ఇంతకాలం కాంపౌండ్ వాల్ నిర్మించకుండా వదిలేసారు. ఈ నిర్మాణం కొరకు గత సంవత్సరం నిధులు కూడా కేటాయించినప్పటికీ నిర్మాణ పనులు చేపట్టడంలో జాప్యం చేసారు. 'వార్త' కథనంతో స్పందించిన నిర్మాణ బాధ్యులు వెంటనే సదరు పనులకు శ్రీకారం చుట్టి రెండు రోజుల క్రితం పూర్తి చేసారు. సిమెంట్ ఇటుకలతో కట్టిన గోడకు ప్లాస్టరింగ్ చేసి ఫినిషింగ్ ఇవ్వాల్సిన పనులు ప్రస్తుతం పూర్తి కావాల్సి ఉంది.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు

కొత్తగూడ, జూలై 5, (ప్రభాతవార్త)



కొత్తగూడ మండల కేంద్రంలో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. యాదగిరి మురళి మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి, వర్ధంతి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై ప్రజలను చైతన్య పరచేందుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్‌నడ్డా ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడ మండలంలో కూడా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రచారంలో భాగంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. మధు, ప్రవీణ్‌చారి, వొజ్జ రవి, పరుశురాం, హరిలాల్ పాల్గొన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Black Gram PU 31 & T 9, Green Gram IPM 2-14 and Paddy BPT 5204 & RNR 15048 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 06.07.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 26.07.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 26.07.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 1(23)/Mktg/NSC-HYD/2024-25/**
**Date: 05.07.2024**

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**

## కెజిబివి హాస్టల్ విద్యార్థులతో నేలపై కూర్చుని కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**-మహాముత్తారం మండలంలో కెజిబివి పాఠశాల ఆకస్మిక పర్యటన**

మహాముత్తారం, జూలై 5, ప్రభాతవార్త

నీతి ఆయోగ్ గుర్తించిన వెనుకబడిన ప్రాంతాల జాబితాలో భాగమైన మహాముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పర్యటించారు. సంపూర్ణతా అభినవ్ కార్యక్రమం ప్రారంభం అనంతరం కెజిబివి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్తు పనులు తనిఖీ చేశారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ నేలపై కూర్చోని భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులు మంచిగా చదువుకొని సివిల్ సర్వీసెస్ ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ వైద్యులు ఇలా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం వానాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ఈగలు, దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల్లోని వసతి గృహాలను తనిఖీ చేయాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాస్పిరేషనల్ ఫెలో గాయత్రి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి అవంతిక, డిపిఆర్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాహుల్



శర్మ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో పనిచేస్తున్న ఎంపీడీవోల సీనియారిటి జాబితా అందజేయాలని జడ్పీ సీఈఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ విరమణ సన్మానం..

**-శాలువాతో సన్మానించిన కామిడి శ్రీనివాస్ రెడ్డి,లేతకరి రాజబాబు**

కాళేశ్వరం, జూలై 5, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బుధవారం తో ఎంపీటీసీలా పదవి కాలం ముగియడంతో అన్నారం మాజీ ఎంపీటీసీ డీసీసీ ఉపాధ్యక్షులు



మందిరీళ్ల దుర్గయ్యను కాళేశ్వరం లోని కెఎస్ఆర్ రెసిడెన్సిలో శుక్రవారం నాడు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, మహాదేవపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి దుర్గయ్య చేసిన సేవల గురించి వారు కొనియాడారు 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలకు అండగా నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తనవంతు కృషి చేసినటువంటి మాజీ ఎంపీటీసీ దుర్గయ్యను మండల ప్రజలు ఎప్పటికి మర్చిపోరని ఆయన 5 సంవత్సరాలు చేసిన సేవలే కాకుండా ఇకనుండి ఆయన సలహాలు సూచనలతో యువత ముందుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచర్ల సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఫరీద్, యువనాయకులు కొండ్ర రాజశేఖర్ గౌడ్, లేతకరి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి...

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

మహాముత్తారం, జూలై 5, ప్రభాతవార్త



సంక్షేమ శాఖల గృహాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం మహాముత్తారం మండలం కేజీబీవీ పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లోను, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాల్లోను, ప్రభుత్వ స్థలాల్లో ఖాళీగా ఉన్న భూముల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్ పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా సంజీవరావు బాధ్యతల స్వీకరణ

కాటారం, జూలై 5, ప్రభాతవార్త

కాటారం మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డి. సంజీవరావు శుక్రవారం



బాధ్యతలు చేపట్టారు. కాటారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో వర్షాలు కురుసున్నందున సీజనల్ వ్యాధులు రాకుండ విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఆర్. ఉపేంద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ విద్యనాథ్, టైపిస్ట్ రవి శంకర్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు కేసుల్లో ఇరువురికి రిమాండ్..

మహాముత్తారం, జూలై 5, ప్రభాతవార్త

మహాముత్తారం(అడవిముత్తారం) పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసులలో నిందితులైనటువంటి మెడెమ్ తరుణ్, మోడెమ్ శ్రీధర్ అనే ఇరువురు వ్యక్తులు మహాముత్తారంకు చెందిన బండి వెంకటేష్ అనే వ్యక్తిని రాడ్‌లతో దాడి చేసిన కేసులో శుక్రవారం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడంతో పాటు వారిని పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగిందని మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ఎవరైనా సరే అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి మహిళా మృతి...

కాళేశ్వరం, జూలై 5, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో మహిళ మృతి చెందింది ఏఎస్సై రాజేశం తెలిపిన వివరాల ప్రకారం మద్దులపల్లి గ్రామానికి చెందిన బాల్నే వనిత(40) భర్త సాగర్‌తో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత ఏడాది 3 ఎకరాల మిర్చి 2 ఎకరాల పత్తి పంట సాగు చెయ్యగా పంట దిగుబడి రాక మనస్థాపం చెంది ఆర్థిక ఇబ్బందులతో శుక్రవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది మృతురాలుకు కొడుకు కూతురు ఉన్నారు. భర్త సాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ ఎస్సై రాజేశం కేసు నమోదు చేసుకొని పంచనామా నిమిత్తం మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు. మద్దులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య..

కాళేశ్వరం (మహాదేవపూర్), జూలై 5, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన సుంకరి లక్ష్మీనారాయణ అనే వృద్ధుడు గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు అదేవిధంగా కుటుంబంలో కలహాలు రావడంతో భార్య భర్తలిద్దరు గొడవ పడగా వృద్ధిడి భార్య పుట్టింటికి వెళ్లిపోగా లక్ష్మీనారాయణ మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం రోజున మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు మహాదేవపూర్ పోలీసులు పంచాణామ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

కాళేశ్వరం, జూలై 5, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రూప్ 1 పరీక్షల్లో జరిగిన అవకతవకల నేపథ్యంలో శుక్రవారం రోజున టిజీపీఎస్సి ముట్టడి కార్యక్రమం సందర్భంగా కాళేశ్వరం బస్టాండ్ కూడలిలో ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయినటువంటి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం ఆలయ మాజీ ధర్మకర్త కొండ్ర యోగేష్ గౌడ్, కాళేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నగునూరి రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల సురేష్, లేతకరి రవి, కావేరి చంద్రయ్య, నిట్టూరి మహేష్, యువజన నాయకులు రెవెల్లి రాకేష్‌లను పోలీసులు అరెస్ట్ చేసి కాళేశ్వరం స్టేషన్‌కు తరలించారు.



## విద్యుత్ షాక్‌తో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌కి తీవ్ర గాయాలు

గణపురం, జూలై 5, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ రాజిరెడ్డి విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరు రాజిరెడ్డి కరెంటు స్థంభానికి కరెంటు పని చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురికావడంతో ఎడమకాలు రెండు చేతులు ముడుచుకొని పోయాయి. తీవ్ర గాయాలైన రాజిరెడ్డి పరిస్థితి విషమించడంతో వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## వాతావరణ శాస్త్రవేత్త హోదాలో ముదిరాజ్‌బిడ్డకు అమెరికా ప్రభుత్వం ఆహ్వానం

**రాయపర్తి, జూలై 5 ప్రభాతవార్త :**

వాకిటి వెంకటేశం ముదిరాజ్‌కు దక్కిన గౌరవానికి మెప రాయపర్తి మండలం తరుపున ముదిరాజ్ కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. అమెరికా ప్రభుత్వం ఆహ్వానం మేరకు క్లైమేట్ క్రైసెస్ ఫర్ వెదర్ ఇన్ఫ్లుయెన్సర్స్ ప్రాజెక్టులో పార్టిసిపెంట్‌గా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక సీనియర్ జర్నలిస్ట్ అండ్‌వెదర్ సైంటిస్ట్ వాకిటి వెంకటేశం ముదిరాజ్, ఈ ప్రాజెక్టు ఈనెల 6వ తేదీనుంచి 27వ తేదీ వరకు వాషింగ్టన్ డీసీ ఓ క్లాహో, కోలరాడో, ఫ్లోరిడా ప్రాంతాల్లోపర్యటించి వాతావరణంపై అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఈ అధ్యయన నివేదికను అమెరికా ప్రభుత్వానికి అప్పగించి సుమారు నెలరోజుల తరువాత తిరిగి ఇండియాకు చేరుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గుగూల్ న్యూస్ ఇన్ని యేటివ్ ప్రాజెక్టులో భాగస్వామి అయిన వాకిటి 25ఏళ్లుగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో వివిధ స్థాయిల్లో చేశారు. యాదాద్రి జిల్లా యాదగిరి గుట్ట మండలం మారుమూల గ్రామం మాసాయిపేటలో సాధారణ కుటుంబంలోనుంచి వచ్చిన వ్యక్తి 1999లో ప్రజాశక్తి తెలుగు దినపత్రిక నుంచి పత్రికారంగంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ సబ్ ఎడిటర్, చీఫ్ సబ్ ఎడిటర్‌గా వివిధ స్థాయిలోపనిచేశారు. ఆతరువాత తెలుగులో నంబర్‌వన్ న్యూస్‌ఛానల్ టీవీ9లో సబ్మిట్ లీడర్‌నుంచి ఎన్క్ ఇన్‌చార్జి వరకు సుమారు 16ఏళ్ల సుదీర్ఘ కాలంపనిచేశారు. ఆసమయంలో టీవీ9 చేపట్టిన వివిధ ప్రయోగాల్లో భాగస్వామి అయ్యారు. పొలిటికల్, క్రైమ్, రూరల్,అర్బన్, వెదర్‌సైన్స్ న్యూస్ కవర్ చేసే అవకాశాన్ని దక్కించుకొని అందులో అపార అనుభవం సంపాదించారు. అనంతరం 99టీవీ, సీవీఆర్, భారత్‌టుడే, స్వతంత్ర, ఐన్యూస్ వంటి చానళ్లకు అవుట్ ఎడిటర్‌గా సేవలందించారు. మెపా టీజీ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా, మండలం, గ్రామ కమిటీలు అన్నిస్థాయిలో ఉన్న ముదిరాజుల అందరి పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ వెంకటేశంను ముదిరాజ్ యువత ఆదర్శంగా తీసుకోవాలని రాయపర్తి మండల మేపా అధ్యక్షులు శ్రీనివాస్ సోదపు, ప్రధాన కార్యదర్శి షాపురం సాయన్న, కనుకుంట్ల సతీష్,మండల ముదిరాజ్ పెద్దలు, యువతరం హర్షం వ్యక్తంచేశారు.



## కేయూ ఈసీ మెంబర్‌గా డా.చిర్ర రాజుగౌడ్ నియామకం

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :**

పట్టుదల ఉంటే మనిషి దేన్నైనా సాధించవచ్చునని నిరూపించారు. కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు విభాగం విభాగాధిపతిగా పనిచేస్తున్నటువంటి చిర్రరాజుగౌడ్, విద్యార్థి దశ నుంచి విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుడిగా, యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక సభ్యులుగా, కన్వీనర్‌గా పనిచేసినటువంటి రాజు గతంలో కూడా డైరెక్టర్‌గా పనిచేశారు. అంతేగాకుండా అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తూనే సామాజిక సేవలో పాలుపంచుకుంటూ గోపా అధ్యక్షులుగా పనిచేసి ఎంతోమందికి అనేక సహాయ సహకారాలు చేశారు. అలాంటి డా.చిర్రారాజు గౌడ్‌ను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం కేయూ పాలకమండలి సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా చిర్ర రాజు తనను నియమించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, నియామకానికి సహకారం అందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు.



**- డాక్టర్ చిర్ర రాజుకు సన్మానం..:**

రాష్ట్ర ప్రభుత్వం కేయూకు ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యునిగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల, తెలుగుశాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్టు) డాక్టర్.చిర్ర రాజును నియమించినందుకు కళాశాలలోని అధ్యాపకులు అందరూ పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపక సంఘం జేఏసీ చైర్మన్ డా.పి.కరుణాకర్‌రావు మాట్లాడుతూ డా.చిర్ర రాజును ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యునిగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహకరించిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డా.డి.బిక్షపతి, డా.ఎల్.జితేందర్, డా.రాజశేఖర్, డా.మామిడి లింగయ్య, డా.ఫిరోజ్‌పాషా, డా.సాదురాజేష్, డా.బి.సతీష్, డా.శ్రీధర్‌కుమార్ లోధ్, డా.మాదాసి కనకయ్య, డా.జులసత్యం, డా.టి.నాగయ్య, డా.టి.శేషు, డా.సురేష్, డా.శ్రీనివాస్, డా.ప్రసాద్, డా.ప్రవీణ్, డా.సదాశివ్, డా.చందర్, సోమశేఖర్ పాల్గొన్నారు.

## చదివింది ఎంబీఏ.. చేసేది సైబర్‌నేరాలు

**వరంగల్, జూలై 5 ప్రభాతవార్త :**

సాఫ్ట్‌వేర్ ఉద్యోగవకాశాలు కల్పిస్తానంటూ లక్షల్లోనిరుద్యోగుల నుంచి వసూలు చేసిన సైబర్‌నేరస్తుడిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సైబర్ కేటుగాడి నుంచి పోలీసులు సుమారు రెండులక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సైబర్‌క్రైమ్ విభాగం ఏసీపీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా చత్రాయిమండలం చిట్టపూర్ గ్రామానికిచెందిన పొనగంటి సాయితేజ(28) ఎంబీఏ పట్టా అందుకున్న నిందితుడు కొన్ని కంపెనీల్లో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతోపాటు జల్సాలకు అలవాటుపడ్డాడు. దీంతోసులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. తనకు ఉనననె కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగఅవకాశాలు కల్పించే కొన్ని వెబ్‌సైట్లను వేదికగా ఎంచుకున్నాడు. ఈ వెబ్‌సైట్లలో తమ వివరాలను నమోదు చేసుకున్న నిరుద్యోగులకు సంబంధించిన సెల్‌ఫోన్ నంబర్లను సేకరించి సంబంధిత నిరుద్యోగులకు బ్యాక్ డోర్ ద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని వారి ఫోన్లకు సంక్షిప్త సమాచారం పంపించేవాడు. ఇలాంటి మెసేజ్‌లకు స్పందించే నిరుద్యోగుల నుంచి ఈ సైబర్ నేరగాడు ఇంటర్వ్యూ పరీక్షలు, ట్రైనింగ్ అంటూ నిరుద్యోగుల నుంచి నిందితుడు లక్షల్లో డబ్బు వసూళ్లకు పాల్పడేవాడు. ఇదే తరహాలో నిందతుడు హనుమకొండ ప్రాంతంలోని ఓ నిరుద్యోగి నుంచి సుమారు మూడులక్షలకుపై డబ్బులు వసూలు చేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో ఖంగుతిన్న బాధితుడు తానుమోసపోయినట్లుగా గుర్తించి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించి కేసు నమోదు చేసుకున్న సైబర్‌క్రైమ్స్ పోలీసులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దర్యాప్తు బృందం సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు రెండు తెలుగురాష్ట్రాల్లో సుమారు 35మంది నిరుద్యోగుల నుంచి సుమారు 45లక్షలు వసూళ్లు చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్స్ విభాగం ఏర్పాటు చేసిన అనంతరం తొలిసారి అతికొద్ది సమయంలో కేసు నమోదు చేసి నిందితుడిని పట్టుకోవడంతో ప్రతిభ కనబరిచిన ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రవి, ఎస్‌ఐలు శివ, చరణ్, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, మహేందర్, రాజు, సంపత్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.



## మండల ప్రజలకు రుణపడి ఉంటాను

### -ఎంపిపి తక్కళ్ళపల్లి స్వర్ణలత

**పరకాల, జూలై 5, ప్రభాతవార్త**

పరకాల ఎంపిపి అవకాశం ఇచ్చిన పరకాల మండల ప్రజలందరికి రుణపడి ఉంటానని తక్కళ్ళపల్లి స్వర్ణలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెల్లంపల్లి గ్రామ ప్రజలు నన్ను ఎంపిటిసిగా గెలిపించినందుకు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల వల్ల ఎంపిపిగా కావడం జరిగిందనీ, మీరు ఇచ్చిన బాధ్యతను ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్గిందన్నారు.మండలానికి నా శక్తిని మించి పనిచేశానని ఎన్ని ఒడుదుడుకులు వచ్చిన ధైర్యంతో నిలబడ్డానని తెలిపారు. రెండు సంవత్సరాలు కరోనాతో ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. కరోనా సమయంలో ప్రజలకు ధైర్యం ఇచ్చే విధంగా ఉండి నావంతు సహాయం చేశానన్నారు. అదేవిధంగా గత తెరాస ప్రభుత్వంలో అధికారులతో ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టిన ధైర్యంగా ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డాను అని చెప్పారు. అభివృద్ధి విషయంలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలానికి మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన మంచినీరు అందేఇంచే ప్రయత్నం చేశానన్నారు. రైతు వేదికలు, ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు పూర్తి చేశానన్నారు. పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశాం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మండలంలో ఉన్న అధికారులు నాయకు అన్ని రకాలుగా సహకరించారని మండలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ముందు వరుసలో ప్రజల పక్షాన ఉంటానని మీరు ఇచ్చిన ఎంపిపి పదవికి న్యాయం చేశానని అన్నారు.






## టీఎన్‌జీఓస్ కేంద్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన టీఎన్‌జీవోస్

**ప్రభాతవార్త- సుబేదారి:**

హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్‌జీవోస్ నేతలు హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్‌జీవోస్ భవన్లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ మా మీద ప్రేమతో హనుమకొండ జిల్లా నేతలు మిమ్మల్ని సన్మానించిన మాపై గురుతర బాధ్యత పెట్టారని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ అనునిత్యం ఉద్యోగులకు అందుబాటులో ఉంటామని అన్నారు. టీఎన్‌జీవోస్ యూనియన్



క్రమశిక్షణ గల సంఘం అని పేర్కొన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి సిపిఎస్ సమస్య, ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధి పెంపు విషయం తీసుకువెళ్తామని వారు పరిశీలిస్తామని చెప్పారని అన్నారు. త్వరలోనే భాగ్యనగర్ హౌసింగ్ సొసైటి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. త్వరలోనే జిల్లాలో ఉద్యోగుల సమస్యల సాధన సభలను పెట్టుకుందామని వాటి ద్వారా ప్రభుత్వం దృష్టికి మన సమస్యలను తీసుకువెడదమని పేర్కొన్నారు. బదిలీల్లో ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాలతో మళ్లీ ఒకసారి ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. ఇది ఉద్యమ సమయం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు జంగ్ సైరన్ పూరిద్దామని అన్నారు. త్వరలోనే ఉద్యోగుల పెండింగ్ బిల్స్ అన్ని వడేల చూస్తామని పేర్కొన్నారు. నన్ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న ఉద్యోగ సంఘాల నేతలకు, ఉద్యోగులకు అందరికి పేరు పేరున ధన్యవాదాలు తులుపుతున్నామన్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో ఎవరికి అన్యాయం జరుగకుండా టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం చూస్తుందని పేర్కొంటూ నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి ముజీబ్ మచ్చలేని నాయకుడు అని పేర్కొంటూ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం అవుతాయనే నమ్మకం మాకు ఉందని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నాయకత్వంలో పనిచేస్తూ జిల్లా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. టీఎన్‌జీవోస్ యూనియన్ బలోపేతానికి జిల్లాలోని ప్రతి ఒక్కరు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు సత్యనారాయణగౌడ్, శ్యామ్‌సుందర్, మొయిజ్‌లక్ష్మి, ప్రసాద్, జిల్లా నేతలు, రాజమౌళి, రాజేష్, ఖన్నా, గోపి, కృష్ణ, గౌతం, అనంతుల శ్రీనివాస్, శ్యామ్‌కుమార్, శ్రీధర్, లక్ష్మణ్, సుధాకర్, కృష్ణ, భరత్, రాజీవ్, అనూప్, ప్రణయ్, వృద్ధి, పైడి రాజు, రమేష్, వెంకటస్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్‌ను అభినందించారు.

# రైతులు వ్యవసాయంలోని నూతన మెళకువలు నేర్చుకోవాలి

**పంటలలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి**
**జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర**
**ఆయిల్ ఫాం, పండ్ల తోటలు పెంపకం చేయాలి**
**ములుగు జిల్లా హార్టికల్చర్ అధికారి అనసూయ**
**రైతులు పశు సంపదను పెంపొదించుకోవాలి**
**ములుగు జిల్లా వెటర్నరీ అధికారి రవి కుమార్**



**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** రైతులు వ్యవసాయంలోని నూతన మెళకువలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని ములుగు జిల్లా వ్యవసాయాధికారి వి. విజయ చంద్ర అన్నారు. ములుగు మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇఫ్కో కంపెనీకి చెందిన అధికారులు రైతులకు డ్రోన్ వినియోగంతో, పంటలకు రసాయన మందులు స్ప్రే ఎలా చేయాలో ప్రదర్శించి చూపించారు. గ్రామంలో వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లి రైతులకు పంటల సాగు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యావన శాఖ ఆధ్వర్యంలో రైతులకు పండ్ల పెంపకం, ఆయిల్ ఫాం సాగు గురించి వివరించారు. అలాగే జిల్లా వెటర్నరీ వైద్యులు ఆధ్వర్యంలో పశువుల పోషణ, పాడి గురించి రైతులకు పలు విషయాలు తెలియ పరిచారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి విజయ చంద్ర మాట్లాడుతూ రైతులు రోజు రోజుకు వ్యవసాయంలో వస్తున్న నూతన పోకడలను, మెళకువలను నేర్చుకోవాలని సూచించారు. పత్రికలు, మీడియా ద్వారా అవగాహన పెంపొందించుకోవాలని, మండల వ్యవసాయాధికారులు, గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి విషయావగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వివిధ రకాల పంటల సాగులో నూతన వంగడాలను తెలుసుకొని అధిక దిగుబడిని ఇచ్చే వాటిని, రోగ నిరోధక శక్తి కలిగిన వాటిని సాగు చేయాలని తెలిపారు. పంటల సాగులో రైతులు దుక్కులను మంచిగా పొతం చేసుకొని నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ మాట్లాడుతూ రైతులు వ్యవయంతో పాటు పండ్ల తోటలు, ఆయిల్ ఫాం సాగు చేయాలని తెలిపారు. పండ్ల తోటలు, ఆయిల్ ఫాం సాగులో సబ్సిడీ ఉంటుందని, ఆర్థికంగా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ములుగు జిల్లా వెటర్నరీ ఆఫీసర్ రవి కుమార్ మాట్లాడుతూ రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని, వ్యవసాయానికి వినియోగపడే ఎద్దులను ప్రత్యేకంగా కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా ఉంటుందని తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలని, పాడి పరిశ్రమ ఎంతో లాభసాటిగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సంతోష్, హెచ్.ఓ కళ్యాణి, స్నేహ రైతు సంఘం రైతులు, ఇఫ్కో కంపెనీకి చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ విశాల్ షిండే, స్నేహ ఫార్మర్స్ ప్రోడ్యూసర్ కంపెనీ సీఈఓ చాంద్ పాషా, డైరెక్టర్లు వేములపల్లి అశోక్, తీగల సురేష్ రెడ్డి, పోరిక ప్రమీల, భూక్య కవిత, గుగులోతు జీవుల, రామచంద్రపురం, స్నేహ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ పి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణాధికారి నూతన్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో నిలిచిపోయిన సిఎంఆర్ మిల్లింగ్ ?

**మిట్ పరీక్ష పేరుతో బియ్యం రిజెక్ట్**
**కలర్ పేరుతో బియ్యం రిజెక్టు చేస్తున్న ఎఫ్‌సిఐ**
**రైస్ మిల్లర్లకు ఆలస్యం అమృతం కాదు విషం**
**ఇలాగైతే మిల్లింగ్ చేయలేమంటున్న రైస్ మిల్లర్లు**
**సిఎస్‌సికి గాని లేదా ఎఫ్.సి.ఐ కి మిట్ పరీక్షతో**
**నిమిత్తం లేకుండా సిఎంఆర్ బియ్యం తీసుకోవాలి**
**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్**



**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి కొర్రీలతో ములుగు జిల్లాలో సిఎంఆర్ మిల్లింగ్ నిలిచిపోయింది. ఈ మేరకు జిల్లాలోని 34 మంది రైస్ మిల్లర్ల యజమానులు తాము కస్టం మిల్లింగ్ రైస్ చేయలేమనే నిస్సహాయతకు చేరుకున్నారు. విధి లేని పరిస్థితిలో ఇక మేము సిఎంఆర్ మిల్లింగ్ చేయలేమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు వాసుదేవ రెడ్డి, కోశాధికారి ఆరె విజేందర్ లతో పాటు అసోసియేషన్ సభ్యులు ఇటీవల ములుగు అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీని కలిసి వినతి పత్రం అంజేశారు. వారు ములుగు అడిషనల్ కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పలు అంశాలను పేర్కొన్నారు. రా రైస్ మిల్లింగ్‌కు డిసెంబర్ నెల నుండి మార్చి నెల వరకు మాత్రమే అనువైనది. అలాంటిది ఎఫ్‌సిఐ వారు ఈ సంవత్సరం కాలం వృథా చేశారు. మార్చి మొదటి వారంలో మిల్లింగ్‌కు అనుమతి ఇస్తే హమాలీ అంతా బీహార్ నుండి రావాల్సి ఉంటుంది. మే నెల నుండి మిల్లింగ్ మొదలు పెడితే అప్పటికే ధాన్యం సేకరించి 5 నెలలు కావస్తున్నందున అధిక ఉష్ణోగ్రతలకు సరిగ్గా పాలిష్ రాక, మిల్లింగ్ ఆలస్యమైంది. ఈ సంవత్సరం ధాన్యంలో దాదాపు అధికంగా తేమ శాతం ఉండటం డిస్ కలర్, డ్యామేజ్ కలర్ బియ్యం ఎఫ్‌సిఐ నాణ్యతా ప్రమాణాలకు మించి రావడంతో బియ్యం లారీలు అధిక సంఖ్యలో రిజెక్ట్ అయినవి. దీనిని నివారించుటకు అధిక పాలిష్ కోసం ప్రయత్నిస్తే నూక శాతం బాగా పెరిగి, 1 ఏసికే సిఎంఆర్‌కు కనిష్టంగా 40 క్వింటాలు గరిష్టంగా 50 క్వింటాల నూకలు వచ్చి, తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వచ్చిందని వారు తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో నత్తనడక నడుస్తున్న ఇండస్ట్రీ కి ఎఫ్‌సిఐ నిర్వహించే మిక్స్‌డు ఇండికేషన్ కలర్ టెస్ట్ (ఎంఐటి పరీక్ష) లో సిఎంఆర్ విఫలం కావడం వలన రైస్ మిల్లర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నెల 29న ములుగు జిల్లాకు చెందిన 5 మిల్లులకు సంబంధించిన సిఎంఆర్ ఎంఐటి పరీక్షలో విఫలం అవడం జరిగింది. ఈ బియ్యం మేము అంగీకరించమని నెక్కొండ ఎఫ్‌సిఐ వారు చెప్పగా మేము వెళ్లి శాంపిల్స్ పరిశీలించడం జరిగింది. అవన్ని కూడా పసుపు రంగులో వచ్చాయని, క్వాలిటి అధికారులకు ఇంత వరకు పాస్ చేయండని ప్రాథేయపడి భవిష్యత్తులో మీ వద్దకు శాంపిల్ పంపి మీరు అంగీకరించిన తరువాతనే, సిఎంఆర్ బండ్లు పంపిస్తామని బ్రతిమిలాడగా అందుకు వారు అంగీకరించారు. ఒకసారి ఒక సిఎంఆర్ బండి రిజెక్ట్ అయితే ఆ రైస్ మిల్లర్ సుమారు రూ. 89 వేలు నష్టపోవాల్సి వస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.

**లోప భూయిష్టంగా మిక్స్‌డు ఇండికేషన్ కలర్ పరీక్ష...**

ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారు చేపట్టే మిక్స్‌డు ఇండికేషన్ కలర్ టెస్ట్ లోప భూయిష్టంగా ఉందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పేర్కొంటుంది. ఎఫ్‌సిఐ వారు చెప్పేదాని ప్రకారం ఫ్రెష్ మిల్లింగ్ చేసి పంపితేనే ఆకు పచ్చ రంగు వస్తుందని, కొద్దిగా ఆలస్యమైతే అవకాడో రంగు వస్తుందని, వీటిని మాత్రమే ఎఫ్‌సిఐ అంగికరిస్తుందని తెలిపారు. ఎఫ్‌సిఐ మిట్ పరీక్షలో పసుపు రంగు వస్తే అవి పూర్తిగా పాత బియ్యంగా నిర్ధారించి, పీడీఎఫ్ బియ్యంగా భావించి వాటిని ఎట్టి పరిస్థితిలో పాస్ చెయ్యమని మిల్లర్లు చెబుతున్నారు. అయితే మన జిల్లా ఫ్రెష్ మిల్లింగ్ చేసి పంపినా కూడా పసుపు రంగు వస్తుందని, ఇదే పరిస్థితి గత సంవత్సరం కూడా వచ్చిందని ఈ విషయం అప్పటి జిల్లా పాలనా యంత్రాంగానికి విధితమేనని తెలిపారు. కాకపోతే అప్పుడు సిఎంఆర్ మిల్లింగ్ ముందుగా మొదలైంది కాబట్టి ఆ సమయానికి 20 శాతం మాత్రమే మిగిలి ఉందని వారు వివరించారు. అట్టి సిఎంఆర్ బియ్యంను సివిల్ సప్లై కార్పోరేషన్‌కు కేటాయిస్తే పూర్తి చేయగలిగామని అన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సుమారు 60 శాతం సిఎంఆర్ మాత్రమే చేయగలిగామని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితిలో ఒక సిఎంఆర్ చేయలేమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీకి విన్నవించారు. ప్రస్తుతం ఉన్న ధాన్యం మొత్తాన్ని సివిల్ సప్లై కార్పోరేషన్‌కు కేటాయించాలని లేదా ఎంఐటి పరీక్షతో సంబంధం లేకుండా ఎఫ్‌సిఐ లో బండ్లు పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వీలైనంత త్వరలో సిఎస్‌కి గాని, ఎంఐటి పరీక్షతో నిమిత్తం లేకుండా ఎఫ్‌సిఐకి గాని అవకాశం కల్పిస్తే వెంటనే మిల్లింగ్ మొదలు పెట్టి సెప్టెంబర్ 30 వ తేదీ లోపు పూర్తి చేయగలమని మిల్లర్లు తెలిపారు.




# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను అపలేరు

**జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్**
**ములుగు జిల్లా నాయకులు పోరిక రాహుల్ నాయక్**



**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ యువకులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా వెంటనే జాబ్ క్యాలెండర్ మరియు ఉద్యోగాల నియామక ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని శుక్రవారం హైదరాబాద్ కేంద్రంలో టిఎస్‌పిఎస్‌సి భవన్ ఎదుట ఆందోళన కార్యక్రమానికి పిలుపున్విడం అందరికీ తెలిసిందే దానిని అడ్డుకునే విధంగా ఎక్కడికక్కడ నిరుద్యోగ యువకుల తరపున మాట్లాడే గొంతుకలను ముందస్తు అరెస్టు చేయడం నిజంగా శోచనీయమని బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్ మరియు రాహుల్ నాయక్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రశ్నించే వారిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ అరెస్టులకు భయపడే వారు లేరని తెలిపారు. నూతన ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు మరియు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. లేని పక్షంలో నిరుద్యోగుల అందరిని ఏకం చేసి నూతన ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నిరుద్యోగులారా నూతన ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఐకమత్యంతో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**బిఆర్ఎస్ నాయకులు అంతటి రాము**
**బిఆర్ఎస్ నాయకులు ముడిగె రాజ్ కుమార్**



వెంకటాపూర్, జూలై 5, ప్రభాతవార్త : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్‌లు అన్నారు. హైదరాబాద్‌లో టిఎస్‌పిఎస్‌సి భవన్ ముందు జరిగే నిరుద్యోగ ఆందోళన కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చదువులమ్మ గుడిలో పచ్చలహార వన మహోత్సవం





## ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
## ప్రజల ఆరోగ్య రక్షణ కోసమే వన మహోత్సవం
## రాష్ట్రంలో పచ్చదనం పంచడమే లక్ష్యం
## అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ

***ఏటూర్‌నాగారం, జూలై 05, ప్రభాతవార్త:***

చదువులమ్మ గుడిలో పచ్చలహారం వనమహోత్సవం అని ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ రామలింగం అన్నారు. స్థానిక అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ రామలింగం, డిఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్ , ఏఎస్పీ శివం ఉపాధ్యాయలు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్య లక్ష్యం కోసం విధిగా మొక్కలు నాటా లన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. అంతరించి పోతున్న అడవుల్లో మొక్కలు నాటాలని సూచించారు. చెట్లు మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకమని అన్నారు. వాయు కాలుష్యంతో ప్రజలు కలుషితమైన విషవాయువులను పీల్చుకుంటున్నారని, వాయు కాలుష్యంతో సమస్త ప్రాణ కోటి వృక్ష జీవులకు హాని ఏర్పడుతుందన్నారు. పర్యావరణంలో మార్పుల వల్ల సకాలంలో వర్షాలు కురవడం లేదని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు సుమారు 200 మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపివో వసంతరావు, సౌత్ రేంజర్ అబ్దుల్ రెహమాన్, నార్త్ రేంజర్ బాలరాజు, ఎస్ఐ తాజుద్దీన్, డిప్యూటీ రేంజర్ నరేందర్, ప్రహ్లాద్, అప్సరుస్సీసా, సాంబయ్య, ఎఫ్ఎస్‌వో వీరందర్,రి, రవి, షాఖాన్, ఎంపివోలు దయానంద్, సాగర్, రవి, రవి కాంత్, కళ్యాణ్, శ్రీనాథ్, రమేష్, పవణ్, అమీర్‌పాషా, రఘు రామ్, జ్యోతి, అనూష, మనోహర, శ్రీను, రాజేంద్ర ప్రసాద్; వినోద్, సందీప్, రాజేశ్వరి, రేణుక, ప్రతిభ, లక్ష్మీ, ఏపివో చరణ్ రాజ్, ఎంపిడివో, గ్రామ పంచాయతీ ప్రత్యేక పరిపాలనాధికారి టీవీఆర్ దామోదరస్వామి, పంచాయతీకార్యదర్శి రమాదేవి, బేస్ క్యాంప్ సిబ్బంది సాంబయ్య, హరీశ్, ప్రశాంత్, మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థుఖులు పాల్గొన్నారు.

# మల్లూరులో పెసా గ్రామ సభ



## ఏకగ్రీవంగా 25తీర్మాణాలు
## మల్లూరు పాలక మండలి గిరిజనులకే ఇవ్వాలి
## హాజరైన పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్

***మంగపేట జూలై5, ప్రభాతవార్త***

మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలోని మామిడిగూడెంలో శుక్రవారం పెసా గ్రామ సభను నిర్వహించారు. ములుగు జిల్లాను శ్రీసమ్మక్క-సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని, అదే విధంగా శ్రీహేమాచల లక్ష్మీనృసింహ ఆలయానికి ధర్మకర్తల మండలి చైర్మెన్‌ను, డైరెక్టర్‌లను ఆదివాసీలనే నియమించాలని మల్లూరులో నిర్వహించిన పెసా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందని పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ పేర్కొన్నారు. కుల ఆచారం, సాంప్రదాయం ప్రకారం పెద్దలు జెజ్జెరి ఎల్లయ్య, పెద్ది సతీష్, డ్వాక్రా మహిళా కార్యదర్శి కుంజం నిర్మల పెసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు కల్తీ ఆనంధరావు, యాళం రాజశేఖర్‌ల అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొమురం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాలకు పెసా చట్టం గిరిజన హక్కులకు రక్షణలో కవచం లాంటిదన్నారు. ఈప్రాంతంలో భూములపై పూర్తి హక్కులు గిరిజనులకే ఉంటాయన్నారు. ఈప్రాంతంలో గిరిజనేతరులు భూములను కొనడం అమ్మడం చట్ట విరుద్ధమన్నారు. ప్రతీ అభివృద్ధి పనులను ట్రైబల్ వెల్‌ఫేర్ వీడీసీల ద్వారానే పెసా నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం 25తీర్మాణాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. ములుగు సమ్మక్క-సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలి, మల్లూరు శ్రీలక్ష్మీనృసింహ స్వామి ధర్మకర్తల మండలి చైర్మెన్, డైరెక్టర్‌లను ఆదివాసిలతోనే భర్తీ చేయాలి, అనాధిగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రెవెన్యూ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. గిరిజన గ్రామాల్లో ఉన్న త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. గుడుంబా బెల్ట్ షాపులను రద్దు చేయాలన్నారు. కమలాపురంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కర్మాగారంలో ఆదివాసీలకు ప్రాధాన్యం కల్పించాలని అదే విధంగా మొత్తం 25అంశాలపై ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈకార్యక్రమంలో స్థాని ఎస్ఐ టీవీఆర్ సూరి, పంచాయతీ కార్యదర్శి మోడెం రాజేష్, విధ్యుత్ అధికారి రవి, ఐకేపీ సీసీ జనార్ధన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, శెషి కుమారి, అటవీశాఖ అధికారి చందా విజయారావు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం సీతా, మల్లూరు గుడి జూనియర్ అస్టెంట్ సీతారామయ్య, మొబిలైజర్‌లు తాటి విజయ్, నల్లబోయిన లక్ష్మణ్, గోవర్ధన్, యాలం కాంతారావు, కోరెం నర్సింహాలు 250మంది గ్రామస్తులు అదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు అందుబాటులో ఉండాలి: డీఎంహెచ్ఓ అప్పయ్య,



***మంగపేట జూలై5, ప్రభాతవార్త***

మంగపేట మండల కేంద్రంలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా వైధ ్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగపేట ప్రధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు అందరికీ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నిరంతరం అంతరాయం లేని వైద్య సేవలు అ ందించాలని వైద్యాధికారులకు, వైద్య సిబ ందికి అప్పయ్య ఆదేశాలు ఇచ్చారు. మంగపేట మండలంలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ, ఐపీ సేవలతో పాటు ఫీల్డ్‌లో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అనారోగ్యంతో ఉంటే వారి రక్త నమూనాలను సేకరించాలని, ప్రతీ గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వేలు నిర్వహించాలని, వాటితో పాటు ప్రతీ శుక్రవారం రోజున ఫ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రతీ వ్యాధికి మందులను అందుబాటులో ఉంచాలని, ఏదైనా సమస్య ఉంటే తనకు చెప్పాలని ఆయన సిబ్బందికి సూచించారు. కాలానుగుణంగా వ్యాధుల పట్ల గ్రామాల్లోని ప్రజలకు చైతన్యం కల్పించి అప్రమత్తం చేయాలని దానికి తగిన అవగాహనను వైధ్యులు కల్పించాలని, గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూపర్ వైజర్లను, హెల్త్ అస్టెంట్‌లను, ఏఎన్ఎంలను, ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ఈతనిఖీ జరిగిన సమయంలో ప్రాధమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్యాధికారులు, కారం నిఖిల్, వైశాలి, యమున, స్వప్నిత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఆలయ మర్యాదలతో స్వాగతం

***మంగపేట జూలై5, ప్రభాతవార్త***



మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహ స్వామిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భ ఆలయంలో స్వామి విగ్రహ విశిష్టతను కలెక్టర్‌కు వివరించారు. ఆయన పేరుతో అర్చన చేశారు స్వామి వారి విషిష్టతను, స్వామి వారు ఉన్న గుట్ట విశిష్టతను, నిత్యసెలయేరు చింతిమణి గురించి వివరించారు. అనంతరం ఆయనకు పూజారులు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాధాలు, శేషవస్త్రాలు అందించారు. అనంతరం మంత్రి సీతక్క ఆదేశాలతో మంగపేట మడంల కేంద్రంలో టీజీఆర్‌టీసీ బస్టాండ్ కొరకు కెటాయించిన స్థలాన్ని పరిశీలించి త్వరలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని తహాశీల్ధార్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మంగపేట తహాశీల్ధార్ బైరి వీరస్వామి, ఎంపీడిఓ క్రిష్ణ ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి తుల రవి తదితరులు పాల్గొన్నారు..

## అపరిచిత వ్యక్తులకి అశ్రయం కల్పించవద్దు

సిఐ బండారి కుమార్

**వెంకటాపురం(నూగూరు),జూలై౦5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని



తిప్పాపురంలో శుక్రవారం నాడు పోలీసులు కార్డెన్‌సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకి అశ్రయం కల్పించవద్దు అని అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే తమకి సమాచారం అందించాలని రాబోయేది వర్షాకాలం కావున వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది కావున ఎవరు చేపల వేటకు,ఈతకు వెళ్ళకుండా ఉండి జాగ్రత్తలు వహించాలని గ్రామస్తులకి సూచించారు.ఏదైన సమస్య తలెత్తితే పిర్యాదు దారుడు నేరుగా పోలీస్‌స్టేషన్‌కి వచ్చి పిర్యాదు చేయవచ్చు అని భాదితులకి న్యాయం జరిగేలా కృషిచేస్తం అని బడి ఈడు పిల్లలకి ప్రాథమికవిద్య అందేలా చూడడం ప్రతిఒక్కరి తల్లిదండ్రుల భాద్యత అని వారికి ఉన్నత చదువులను అందించి వారి బంగారు భవిష్యత్‌కి బాటలు వేయలన్నారు. ఈకార్యక్రమంలో అయనతోపాటు ఎస్సై కోప్పుల తిరుపతిరావు,సిఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఓభయ్య,స్పెషల్ పార్టీ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందుకు సాగని ఖరీఫ్ సాగు...!

**మొదటి పేజీ తరువాయి**



జూన్ మొదటి వారంలో రుతుపవనాల ప్రభావం భాగానే కనిపించింది. ఒక మోస్తారు వర్షాలు కురిశాయి. దీంతో ఖరీఫ్‌కు రైతులు సన్నద్ధమయ్యారు. ఆ తర్వాత రుతుపవనాల ప్రభావం అంతగా కనిపించకపోవడంతో పొలాలు సిద్ధం చేసుకున్న రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఏడాది జూలై ప్రారంభమైన వర్షాలు ఈ ఏడాది మాత్రం జూలై రెండవ వారం గడుస్తున్నా కూడా వర్షాలు జాడ లేవు. అయినా చినుకు జాడలేదు. ఎండలు మాత్రం తగ్గడం లేదు. వాతావరణ శాఖ రెండో వారంలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నప్పటికి రైతులకు ఎదురుచూపే మిగిలింది. రైతన్నలు దుక్కిదున్ని సరైన పదును కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. జూన్ మొదటి వారం నుంచే తొలకరి జల్లులు ప్రారంభం అయినప్పటికి రెండు ఒకటి రెండు వానలు తప్ప భారీ వర్షాలు కురవడం లేదు. మబ్బుల జాడ మచ్చుకైనా కనిపించడం లేదు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రైతులు చేలను సిద్ధం చేసుకొని వానల కోసం ఎదురుచూస్తున్నారు. వానలు పడగానే విత్తనాలు పెట్టేందుకు రెడీగా ఉన్నారు. కానీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గడం లేదు. దీంతో సాగుకు రైతులు భయపడుతున్నారు. వర్షాలు కురిస్తే కానీ ఏం చేసే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

**-రైతులు సాగుకు వెనుకడుగు...!**

చెరువు, కుంటల్లో నీటి నిల్వలు లేకుండా సాగుపై రైతులు ముందడుగు వేయలేకపోతున్నారు. ప్రస్తుతం ముందస్తు ఖరీఫ్ సాగుకు రంగం సిద్ధమైంది. ప్రధానంగా రైతులు ఖరీఫ్ వరి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది ఇబ్బడి ముబ్బడిగా ఉండటంతో భూగర్భ జలాలు సైతం అడుగంటి పోయిాయి. మళ్ళీ వానలు కురిస్తే తప్ప భూగర్భ జలాలు పెరిగే అవకాశం కనిపించడం లేదు. పంటకాలం ఆలస్యమవుతుందని బోర్ల సహాయంతో పంటలు పండిద్దామనుకుంటున్న రైతులకు నిరేశే ఎదురవుతుంది. చెరువుల్లో చుక్క నీరు లేకుండా ఎండ పోయాయి. ఆయకట్టు రైతులు కూడా వానలు కురిస్తేనే భారీగా వరి సాగు చేసే అవకాశముంది. లేకుంటే ఆరుతడి పంటలనే వేసుకునే పరిస్థితి నెలకొన్నాయి.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో ఏర్పాటుచేసిన కార్యాలయాలను కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ప్రతీ కార్యాలయాలను సందర్శించి పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యాలయంలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ పనితీరును పరిశీలిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆహ్లాద వాతావరణం కొరకు గాలి వెలు తురు వచ్చే విధంగా కార్యాలయంను ఏర్పాటు చేసుకోవాలని మొక్కలతో ఉన్న కుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సెకండ్‌ఫ్లోర్ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అధికారులు పరిశుభ్రతపై ప్రతీరోజు దృష్టిపెట్టాలన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా నీటి నిలువపై రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిస్తూ తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాల యాన్ని సందర్శించి పాతపేపర్లను తీసివేయాలని, పనిచేయని సామాగ్రిని స్టోర్ రూంకు తరలించాలన్నారు. లిఫ్ట్ మరమ్మతు కొరకు సంబంధిత కంపెనీ వారికి సమాచారం పంపించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పరిశుభ్రతలో అధికారులందరూ బాధ్యతతో పరిశుభ్రతను చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట ఏవో రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నీతి అయోగ్ లక్ష్యాలను నూరుశాతం సాధించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*మహాముత్తారం, జూలై 5, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి నీతి అయోగ్ కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మహాముత్తారం మండలాన్ని నీతి అయోగ్ అస్పిరేషన్ బ్లాక్‌గా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం మండలంలో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పరిశీలించారు. అనంతరం ఉదయశ్రీ మహిళా సంగం తయారు చేస్తున్న విద్యార్థులు యూనిఫామ్స్ కుట్టు పనులను పరిశీలించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయం నుండి కెజిబివి పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెజిబివి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సంపూర్ణతా అభినవ్ కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి మధుమేహం, రక్త పరీక్షలు చేయడం, గర్భిణీ స్త్రీలకు అనుబంధ పోషకాహారం నూరు శాతం అందేవిధంగా చర్యలు, భూ పరిరక్షణకు భూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం, స్వయం సహాయ సంఘాల మహిళలకు నూరు శాతం రివాల్వింగ్ ఫండ్ మంజూరుతో పాటు అనుబంధంగా కేటాయించి 49 ఇండికేటర్ల లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించాలని ఆయన పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలను ఎన్నోవేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గర్భిణీలకు అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం అందిస్తున్నామని ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మహిళల ఆర్థికాభివృద్ధిలో భాగంగా స్వయం సహాయక సంఘాలు బలోపేతానికి నూటికి నూరు శాతం రివాల్వింగ్ ఫండు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. మన జిల్లా ఓడిఎఫ్ ప్లస్ కావాలని ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ ఇతర సౌకర్యాలు కల్పనకు ఇతర మరమ్మతు పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మన జిల్లాలోని మహాముత్తారం, పలిమెల మండలాల సమగ్రాభివృద్ధికి నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా 112 జిల్లాలను గుర్తించగా వాటిలో మన జిల్లా ఇకటని, తిరిగి మళ్ళీ రెండు మండలాలు అభివృద్ధికి యాస్పి రేషనల్ మారుమూల మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆయన పేర్కొన్నారు. జూలై 4 నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు దాదాపు మూడు నెలల పాటు జరుగునున్న ఈ ప్రక్రియలో నీతి ఆయోగ్ కేటాయించిన అన్ని అంశాలను కవర్ చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణరావు, మహిళా సంక్షేమ అధికారి అవంతిక, డిఆర్‌డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూధన్, డీఈఓ రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యానవన అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని నిర్మాణాలు

**-ముడుపులు ముడితే ఎన్ని అంతస్తులైనా నిర్మించుకోవచ్చా**

**-ప్రభుత్వాదాయానికి గండి**

**-అధికారులు జేబులు నిండే...!**

*పరకాల- ప్రభాతవార్త:*



పరకాల మున్సి పాలిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా నిర్మాణాలు జరుగు తున్నా మున్సిపల్ అధి, కారులు మాత్రం తమకేమి పట నట్లుగా వ్యవహరిసూత ముడుపులకే పరిమితమై అక్రమణ దారులకు వత్తాసు పలుకుతున్నారు. కొన్ని రోజులుగా పరకాల మున్సిపాలిటీలో నిర్మాణాలు చేపట్టినప్పటి నుండి అనేక వార్తలు వస్తున్నా అవి అనుమతులు లేని నిర్మాణాలు అని తెలిసినా అడ్డుకోకుండా ఒకటి నుండి దాదాపు 4 అంతస్తుల వరకు నిర్మాణాలు జరుగుతున్నా అధికారులంతా మామూళ్ల మత్తులోనే మునిగి తేలుతున్నారు. పరకాల మున్సిపాలిటికి రావాల్సి న ఆదాయాన్ని రానివ్వకుండా అధికారులు వారి జేబులను నింపు కుంటు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరకాల నడిబొడ్డున అనుమతులు లేకుండా అనేక నిర్మాణాలు చేపడుతున్నా అప్పుడప్పుడు మున్సిపల్, రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల్లో నిర్మాణాల చేపట్టవద్దని, అక్రమంగా నిర్మిస్తే కూల్చివేస్తామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప చేసేది ఏమి లేదనేది తెలుస్తోంది. అనుమతులు లేని నిర్మాణాలు అక్రమ నిర్మాణాలు చేపట్టే చోట కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరి వాట ఎంత అని తెలుసుకొని ఆ నిర్మాణాలను వారి కంటికి రెప్పలా కాపా డుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అప్పుడప్పుడు పత్రికల్లో వచ్చిన వార్తలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినప్పుడు, అధికారులు వచ్చినప్పుడు మాత్రం నిరుపేదలు కట్టుకునే గుడిసెలను కూల్చివేస్తూ అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నామంటూ ప్రగల్భాలు చెప్పుకోవడమే తప్ప అక్రమ నిర్మాణాలపై వారు తీసుకునే చర్యలు శూన్యంగానే మిగిలి పోయాయి. పరకాల మున్సిపాలిటీలో జరుగు తున్న అక్రమ నిర్మాణాల విషయామై ఉన్నతాధికారులు దృష్టి సారించ చాలని కోరుతున్నారు.

## బిల్ట్ స్థలాలను గుర్తించండి

**అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ**

**మండల అధికారులతో కలిసి బిల్ట్‌లో పరిశీలన**

**ఆక్రమణలు ఉంటే గుర్తులు ఏర్పాటు చేయాలి**

**బిల్ట్‌ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్**

*మంగపేట జూలై5, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీకి సంబందించిన భూములకు జియో ట్యాగింగ్ చేయాలని, బిల్ట్ ఫ్యాక్టరీ, బిల్ట్ కాలనీకి సంబందించిన స్థలాలను వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని ములుగు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ మంగపేట తహశీల్దార్ వీరస్వామిని ఆదేశించారు. అదే విధంగా బిల్ట్ నుండి గోదావరి వద్ద ఉన్న ఇంటెక్వెల్‌ను, ఇంటెక్వెల్ నుండి బిల్ట్‌కు సరఫరా అయ్యే వాటర్ పైప్ లైన్‌ను శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఆక్రమణకు గురైన బిల్ట్ స్థలాలను పరిశీలించాలని, అదే విధంగా వాటర్ పైప్ లైన్ ఆక్రమణకు గురైందని దానిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. కమలాపురం బిల్ట్‌కు పునర్ వైభవం రానుంది. మొన్న మంత్రి సీతక్క కలెక్టర్‌తో కలిసి సందర్శించి నత్తనడకన నడుస్తున్న పనులను వేగంగా చేయాలని సీతక్క కలెక్టర్‌కు సూచించడంతో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ సందర్శించారు. జరుగుతున్న పనులను పరిశీలించారు. బిల్ట్‌కు ప్రభుత్వం ఎన్ని ఎకరాలు ఇచ్చింది ఇప్పుడు ఎంత ఉంది, ఎంత ఆక్రమణలో ఉంది అనే అంశాలపై ఆరా తీశారు. బిల్ట్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి బిల్ట్‌కు గోదావరి నుండి నీటి సరఫరా అయ్యే పైప్ లైన్ స్థలాన్ని పరిశీలించారు. పైప్ లైన్‌పై ఎందుకు గుడిశెలు, ఇల్లు నిర్మించుకున్నారని, ఆక్రమణకు గురైతే ఏమి చేస్తున్నారని అడిగారు. అక్కడ ను ండి గోదావరి ఇంటెక్వెల్‌ను పరిశీలించారు. అక్కడ ఏమైనా స్థలాలు ఆక్రమణకు గురైనాయా అని ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా బిల్ట్ ఫ్యాక్టరీ స్థలం ప్రహారీ గోడ సరిహద్దులకు, బిల్ట్ కాలనీ స్థలాన్ని జియో ట్యాగ్ చేయాలని మంగపేట సర్వేయర్, ములుగు నుండి వచ్చిన సర్వేయర్లకు సూచించారు. వారి వెంట ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ సఫియా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించింది

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



అక్రమాలను నెగ్గించుకునేందుకు అపహాస్య మాటలు మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకుల మతి భ్రమించిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డిలు సమావేశం నిర్వహించి తమ పార్టీ ఆఫీసు సక్రమేనని, తమ పార్టీ ఆఫీసులు ఇటుక కదల్చినా.. గాంధీభవన్ కూలుతుందంటూ హెచ్చరించగా దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల మతిభ్రమించిందని వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ భవనాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటున్నారని, మొగోళ్లయితే గాంధీభవన్‌ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తామని హెచ్చరించారు. దాస్యం వినయ్‌భాస్కర్ చేసిన అక్రమాలు రెండు రోజులకు ఒకటి చొప్పున బయటపెడుతున్నారని పేర్కొన్నారు. హన్మకొండ జిల్లాను నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ఇక నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇక్కడికి వచ్చి పీకుతాడా అంటూ ఘాటుగా విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్దిచెప్పినా వాళ్లకు ఇంకా బుద్ది రాలేదన్నారు. తాను వాళ్లలా గాలి మాటలు మాట్లాడడం లేదని, అన్ని ఆధారాలు ఉన్నాయని వాళ్లకు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్‌క్లబ్ వెనకాల ఉన్న జాగ ఇస్తే వారు మార్చు కోసం ఇంటి నెంబర్ కూడా లేదని ఇవి నిజాలు కావో లేదో వాళ్లే చెప్పాలన్నారు. వాళ్ల దగ్గర ప్రూఫ్‌లు ఉంటే తీసుకురావాలని హన్మకొండ ఎమ్మెల్యే నాయిని సవాల్ విసిరారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో మహనీయుల విగ్రహాలే ఉండాలి

**-మంత్రి శ్రీధర్‌బాబు శ్రీపాదరావు విగ్రహాలు పెట్టియడం సరికాదు**

**-మహదేవపూర్ మండల పరిషత్‌లో ఏర్పాటు చేసిన శ్రీపాద విగ్రహాన్ని వెంటనే తొలగించాలి..**

**-బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత డిమాండ్...**

*మహదేవపూర్(కాటారం), జూలై 5, ప్రభాతవార్త*



అభిమానం ముసుగులో శ్రీపాదరావు విగ్రహాలు వెలుస్తున్నాయని, మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్‌బాబును మంత్రముగ్ధుల్ని చేయాలనే సంకల్పంతో శ్రీపాదరావు విగ్రహాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత మండిపడ్డారు. ఈసందర్భంగా శుక్రవారం మహదేవపూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మల్హర్‌రావు మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వంతకాని చంద్రకళతో కలిసి మాట్లాడారు. అభిమానం ముసుగులో కొంతమంది ఎంతకైనా తెగించేందుకు సిద్ధంగా ఉండి మంత్రి శ్రీధర్‌బాబును ఆకట్టుకునే పనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏకంగా మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావు విగ్రహాలను పెట్టారని, పెడుతున్నారని వారన్నారు. మహదేవపూర్ సామాజిక వైద్యశాలలో పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన బోర్డు తీయాలని లబోదిబో అన్న కాంగ్రెస్ నాయకులు కానీ ప్రస్తుతం ప్రభుత్వ కార్యాల యంలో శ్రీపాద విగ్రహం ఎలా పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో మహనీయుల చరిత్ర మరుగున పడేసి మంత్రి తండ్రి విగ్రహాలనే మాత్రమే నెలకొల్పాలనే సంకల్పం సరికాదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంథని ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన పుట్ట మధూకర్ మహనీయుల చరిత్రను ప్రజలకు తెలియజేశారన్నారు. నియోజకవర్గంలో ఎంతోమంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శ్రీధర్‌బాబు మహనీయుడు తన తండ్రే అన్న విధంగా విగ్రహాలను, చిత్రపటాలను ప్రతి వాడల్లో, ఇండ్లల్లో ఏర్పాటుకు శ్రీకారం చుట్టే యత్నంలో ఉన్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదే తంతు మంత్రిని ఆకట్టుకునేందుకు కొనసాగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒట్లో శ్రీపాదరావు విగ్రహం పెట్టుకోవాలనే హుకుం అమలు చేసిన ఆశ్చర్యం చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఏదిఏమైనా మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాద విగ్రహాన్ని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

# సొంత గూటికి సారయ్య

మొదటి పేజీ తరువాయి



బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో వలసలు పెరుగుతున్నాయి. తాజాగా కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ నుంచి గురువారం రాత్రి రాగానే ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని గులాబీ పార్టీకి షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన బస్వరాజ్ సారయ్య ఎట్టకేలకు అదే పార్టీలోకి చేరడంతో హస్తం శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. 2020లో గవర్నర్ కోటాలో బీఆర్ఎస్ తరపున సారయ్యను ఎమ్మెల్సీగా ఎన్నుకున్నారు.

**వరంగల్‌లో బీఆర్ఎస్‌కు బీటలు**

పోరుగల్లు ఓరుగల్లులో బీఆర్ఎస్‌కు బీటలు పడుతున్నాయి. ఇప్పటికే చాలా మంది కేసీఆర్‌కు చేయిచ్చి..కాంగ్రెస్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చారు. కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ మేయర్ గుండు సుధారాణితో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలు ఒక్కొక్కరుగా కారు దిగారు. హస్తం గూటికి చేరుతున్నారు.

**ప్రచారం నిజం చేసిన సారయ్య..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్ల నుంచి బస్వరాజు సారయ్య సొంత గూటికి చేరుకుంటారని ప్రచారం జరిగింది. కానీ, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని చాలాసార్లు ప్రకటించిన ఆయన ఎట్టకేలకు ఆయన ఈ ప్రచారాన్ని నిజం చేశారు. ఇటీవల సీఎం వరంగల్ పర్యటన నేపథ్యంలో ఆయన నేరుగా భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనతో పాటు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మండలి చైర్మన్, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ పేర్లుకూడా వినపడుతున్నాయి.

**తూర్పులో రాజకీయ అలజడి**

ఇప్పటికే వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఇటీవల హస్తం పార్టీలో చేరగా, నేడు పార్టీ సీనియర్ నేత బస్వరాజ్ సారయ్య కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో తూర్పులో రాజకీయ అలజడి మొదలైందని సీనియర్ నేతలు అభిప్రాయ పడుతున్నారు. మంత్రి కొండ సురేఖ కొత్తగా వచ్చిన నేతలను కలుపుకొని పోకపోవడంతో ఆమెపై సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు సారయ్యను పార్టీలోకి ఆహ్వానించడంతో సురేఖకు ప్రత్యామ్నాయంగా తీసుకువచ్చారని గుసగుసలు వినబడుతున్నాయి. ఎట్టకేలకు వరంగల్‌లో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది.

## సిఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*పరకాల, జూలై 5, ప్రభాతవార్త*

పరకాల నూతన సిఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వడ్లూరి క్రాంతికుమార్‌ను పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి ఆయనకు బోకే ఇచ్చిన శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ పట్టణ కమిటీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

*ఏటూర్‌నాగారం, జూలై 05, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ ఐటీఐలో వివిధ కోర్సులలో మిగిలిన సీట్లకు గాను రెండవ విడత సీట్ల భర్తీకి 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు ఈ నెల 4వ తేదీ నుండి 15వ తేదీ వరకు తెలంగాణ గౌట్ ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసకోవాలని సూచించారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు మరియు మొదటి విడతలో ఇంతకు ముందు సీటు రాని వారు మరలా దరఖాస్తు చేసుకోవచ్చని సూచి ంచారు. అడ్మిషన్ ప్రక్రియ మొత్తం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మెరిట్ ప్రకారం నిర్వహించబడుతుందని శుక్రవారం ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చిన రైతు నాయకులు

*నడికూడ,ప్రభాతవార్త:*



తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి,వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా వరికెల కిషన్‌రావుల ఆధ్వర్యంలో రైతు నాయకులు శుక్రవారం వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును,రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఇందులో స్వామినాధన్ కమిటీ సూచన ప్రకారం న్యాయంగా పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి,ప్రకటించిన ఎమ్ఎస్‌పికి చట్ట భద్రత కల్పించాలి,పంటల భీమా పథకం ద్వారా పంట నష్టం జరిగిన 30 రోజుల్లో నష్టపరిహారం చెల్లించాలి,మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంను కూలీలతో సంబందం ఉన్న అన్ని వ్యవసాయ పనులకు అనుసందానం చేయాలి, రైతులు ప్రైవేట్ అప్పుల భారిన పడకుండా రెతుకు 3 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు యాదగౌడ్,జిల్లా గౌరవ అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్,జిల్లా కోశాధికారి వెంకటేశం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి,సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రామ లింగారెడ్డి,హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వండర్ కిడ్‌ను అభినందించిన పోలీస్ కమిషనర్

*వరంగల్, జూలై 5 ప్రభాతవార్త :*



అతి పిన్నవయసులో చూడకుండా ప్రపంచ దేశ రాజధానులు, కరెన్సీలను అన గర్గళంగా తెలియచేస్తున్న బాల మేధా విని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ శుక్రవారం అభి నందించారు. కేయూసీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దామెరుప్పుల దేవేందర్, స్వప్న దంపతుల కుమారుడు తేజస్వీ పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న దామెరుప్పుల అక్షిత్ అతిపిన్న వయసులోనే ప్రపంచ దేశాలకు సంబంధించిన రాజధానులతో పాటు ఆ దేశ కరెన్సీలను చూడకుండా ధారళంగా చెప్పడంతో ఈ బాల మేధావి ప్రతిభను గుర్తించిన తెలుగు బుక్ ఆఫ్‌రికార్డ్స్ సంస్థ అక్షిత్‌పేరును తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారుల విభా గంలో నమోదుచేసి గుర్తింపుపత్రాన్ని జారీచేశారు. ఈసంద ర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా బాల మేధావి తల్లిదండ్రుల తోపాటు ట్రైనీ రఘును అభినందిస్తూ మాట్లాడుతూ పిల్లలను ప్రతిభను గుర్తించి వారికి సరైన శిక్షణ, సహకారాన్ని అందించడం ద్వారా చిన్నారులు భవిష్యత్‌లో ప్రతిభావంతులుగా గుర్తించబడుతారని పోలీస్ కమిషనర్ తెలియచేశారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

**జనగామ టౌన్, జూలై 5 (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి పెనం మీదినుంచి పొయ్యిలో పడినట్లుగా ఉందని బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయ ముట్టడి పిలుపులో భాగంగా శుక్రవారం బీజేవైఎం జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి ఉల్లెంగుల రాజు ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా బీజేపీ జెండాలు, ప్లకార్డు పట్టుకుని ధర్నా నిర్వహించారు. బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి పెనం మీదినుంచి పొయ్యిలో పడినట్లుగా ఉందని, తెలంగాణలో పాలకులు మారారు కానీ పాలన మారలేదని విమర్శించారు. ఆదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులతో చర్చలు జరిపి జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులను, నిరుద్యోగులను, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి అమలుకు సాధ్యం కాని పథకాలను మేనిఫెస్టోలో చేర్చి యావత్ తెలంగాణను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం



మోసం చేసిందన్నారు. వెంటనే 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ చేయాలని అన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలు చేసి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పోలీసులు బీజేవైఎం నాయకులను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు మౌళికవసతులు కల్పించాలని సీపీఎం ధర్నా



**జనగామ టౌన్, జూలై 5 (ప్రభాతవార్త) :**
మూడవ విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటినెంబర్లు వేసి వాటికి మౌళిక వసతులు కల్పించాలని జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండంను అందచేశారు. ఈసందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2012-13లో పట్టాలను ఇచ్చింది కానీ స్థలం చూపించలేదని, సీపీఎం పార్టీ ప్రజలను సమీకరించి ఈవిషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకపోయినా ఫలితం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జనగామ పట్టణంలో ఒక్క డబుల్‌బెడ్‌రూం కూడా ఇవ్వనటువంటి దుస్థితి ఉందని, అందుకు వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పేదలకు ఇంటినెంబర్లు వేసి అంతర్గత సీసీరోడ్లు, డ్రైనేజీ, కరెంటు సౌకర్యం వంటి మౌళిక వసతులు కల్పించి పేదలకు న్యాయం చేయాలన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యురాలు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు గోపీ, సీనియర్ నాయకులు శ్రీనివాస్, దస్తగిరి, కృష్ణమూరినత, ఇందిరమ్మ ఇండ్ల అధ్యక్షులు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకట మల్లయ్య, పి.కళ్యాణి, శ్రీకాంత్, నాయకులు గొసియ, జయ, రజిత, సౌందర్య, నాజియా, భాగ్యమ్మ, శాంత, ఉపేందర్, సుధాకర్, అండాలు, నాగమణి, భవాని, శశిరేఖ సంతోషిని, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణను ఆపాలి

**తరిగొప్పుల, జూలై 5 (ప్రభాతవార్త) :**
తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన ఎర్రబెల్లి దేవకృప తన భూమి అన్యాక్రాంతంకు గురవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తరిగొప్పుల గ్రామశివారులోని సర్వేనంబర్ 58/బి/2 0.10గుంటలు, 558/ఎ/అ 0.19గుంటలు మొత్తం భూమి 0.38గుంటల భూమి ఉన్నదని, ఇట్టి భూమి వరుసకు మామ అయిన బండ భిక్షపతి కుటుంబంలో ఒక సభ్యునిగా ఉంటూ తనకు వేరే కాగితాలు కావాలని చెప్పి తనవద్ద ఉన్నటువంటి పట్టాదారు పాసుబుక్ జిరాక్స్‌లను తీసుకెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అక్రమంగా పట్టా చేయించుకునేందుకు దరఖాస్తు చేసుకున్నాడని, ఇతనికి తోడుగా యాటెల్లి సుదర్శనం, డీలర్ సామెల్, ఎర్రవెల్లి సిద్దయ్య అను ముగ్గురు అతనితో చేతులు కలిపి నా యొక్క భూమిని అక్రమంగా భిక్షపతికి



పట్టా చేయించ చూస్తున్నారని ఆరోపించారు. తనకు చదువు రాకపోవడంతో తన పేరుపై పట్టా హక్కు కాగితాలను తీసుకెళ్లి అక్రమంగా పట్టా చేయించుకోవాలని చేసిన దరఖాస్తును జిల్లా కలెక్టర్ నిలిపివేయాలని, తన భూమిని అక్రమంగా పట్టా చేయించుకోవాలని చూస్తున్న బండ భిక్షపతిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు.

# బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు

**పాలకుర్తి, జూలై 5 (ప్రభాతవార్త) :**
పాలకుర్తి మండలం మల్లంపల్లి జడ్పీ ఉన్నతపాఠశాలకు చెందిన కునుసోత్ అంజలి, బానోతు పల్లవి బాసర ట్రిపుల్ ఐటీ ఇంజనీరింగ్ విద్యకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుల్లప్రవీణ్‌కుమార్ తెలియచేశారు. గత విద్యాసంవత్సరం మల్లంపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో దానుగూడెం తండాకు చెందిన కునుసోత్ అంజలి 9.8జీపీఏ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. అలాగే మల్లంపల్లి పెద్దతండాకు చెందిన బానోతు పల్లవి 9.7జీపీఏ సాధించి మండలంలో ఉత్తమ విద్యార్థినిలుగా నిలిచారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ఇంజనీరింగ్ విద్యనందించే బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సీటు సాధించినందుకు తల్లిదండ్రులు గర్వపడుతున్నారు. మారుమూల తండాల నుంచి ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ పాఠశాలలోనే అత్యున్నత విద్య అందుతుందని మరోమారు నిరూపించారు. మండలం నుంచి ఇద్దరు గిరిజన బాలికలకు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించేందుకు మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసి పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.





# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## వికలాంగులు సదరం క్యాంపులను వినియోగించుకోవాలి

**జనగామ టౌన్, జూలై 5 (ప్రభాతవార్త) :**
వికలాంగులు సదరం క్యాంపులను వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో జిల్లలోని వివిధ రకాల వికలాంగులు కొత్తవారికి మీసేవలో స్లాట్ బుక్‌చేసుకున్న వారికి మీ ఫోన్‌నెంబర్‌కు మెసేజ్ వచ్చిన తేదీలలో, రెన్యువల్ వారికి అర్హులైన వికలాంగులకు సదరం క్యాంపుల తేదీలను వివరించారు. ఈనెల 9,11,16,18,23 తేదీలలో ఆర్థో, 25వ తేదీన హియరింగ్, అలాగే మానసిక వికలాంగులకు, 26న కంటిపరీక్షలు, 30వ తేదీన ఆర్థో పరీక్షలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన సంబంధిత వికలాంగులు జనగామ జిల్లాలోని అన్ని మీసేవా కేంద్రాల్లో అందరికి ఈనెల 6(శనివారం) రోజున మధ్యాహ్నం 12గంటలకు సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటాయని, సదరం స్లాట్ బుకింగ్, సదరం సర్టిఫికెట్ 40శాతంకంటే తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీసేవలో డీఆర్‌డీఏలో ప్రభుత్వ ఆస్పత్రిలో డిలీట్ కావడం జరగదని, అర్హులైన వికలాంగులు అప్పిలేట్ కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జనగామలో దరఖాస్తు చేసుకోగలరు. మీ సేవలో అర్హులైన వికలాంగులు దరఖాస్తు చేసుకున్న వారు డాక్టర్ రిపోర్టు ఆధార్‌కార్డు, ఫోటో, మీసేవ రశీదుతో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి జనగామ జిల్లాలో హాజరై వికలాంగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఉచితశిక్షణలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, జూలై 5 (ప్రభాతవార్త) :**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేపట్టే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌లో ఇచ్చే ఉచిత శిక్షణలో ప్రవేశానికి నిర్వహించే ఆప్టిట్యూడ్ టెస్ట్ 2024-25కు అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్సీ స్టడీ సర్కిల్ జనగామ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె.దయానందరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించరాదని పేర్కొన్నారు. టీజీ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, అభ్యర్థులకు ఈనెల 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరీక్షలో పొందిన మెరిట్ మార్కులు ప్రాతిపదికన అర్హులైన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. ఎంపికైన వారిని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు 10నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడంతోపాటు ఉచిత వసతి భోజన సదుపాయం కల్పిస్తారని తెలిపారు. వివరాలకు స్టడీసర్కిల్.సిజీజీ.జీవివి.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

**దుగ్గొండి, జూలై 5, (ప్రభాతవార్త)**
మానవ మనుగడ కోసం మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమంలో



భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రక్షించుకునే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. మొక్కలు నాటితే అధికంగా వర్షాలు పడి చెరువులు సమృద్ధిగా నిండి అధికంగా పంటలు పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాడిశెట్టి శ్రీనివాస్, కక్కెర్ల సాంబయ్య, అరుణ, నిర్మల, మీనాబాయి, సరోజన, రామారావు, శరేపా, తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

నల్లబెల్లి, జులై 5, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలంలోని శనిగరం గ్రామంలో పంటల నమోదుని జిల్లా వ్యవసాయ అదికారి, వరంగల్ సాధన వ్యవసాయ విస్తరణ అధికారి డి.ఉషా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వరి, పత్తి, మొక్కజొన్న పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుపై పెసరు, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను తప్పనిసరిగా వేసుకొని పూత దశలో ఎస్ఎస్పీ వేసుకొని నేలలో కలియ దున్నారు. వరి నాటు వేసే వారం రోజుల ముందు నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3జి గులికలను ఒక గంట నారు మడికి 400 గ్రాముల చొప్పున వేసినచలో వరి నారు పెట్టిన తర్వాత గొట్టం రోగం, కాండం తొలిచే పురుగు రాకుండా అరికట్టవచ్చున్నారు. నారు పోసిన రైతులు నారు పండు బారి పేలవంగా కనిపించిన చోట ఎకరాకు సరిపడ నారు మడిలో 1.5 నుండి 2 కిలోల యూరియా వేసుకోవాలన్నారు. పత్తి భాస్వరం ఎరువులైన ఒక బస్తా డీఏపీ లేదా ఏదైనా ఒక కాంప్లెక్స్ ఎకరాకు విత్తిన 20 రోజుల లోపు పదనులో వేసుకోవాలి. ఆ తర్వాత కాంప్లెక్స్ ఎరువులనుపై పాటుగా వేయకూడదన్నారు. 20, 40, 60, 80 రోజులకి 4 దఫాలుగా యూరియా 25-30 కిలోలు పోటాష్ 10-15 కొలోలు కలిపి వేసుకోవాలన్నారు. పత్తిలో కలుపు నివారణకు క్విజాలోఫల్, ఇథైల్(టార్గా సూపర్) 400 మి.లీ, పైరితియోబక్ సోడియం(హిట్ వీడ్) 250 మి.లీ లేదా ప్రొప క్విజపాస్ (ఎజిల్) పైరితోయోబాక్ సోడియం(హిట్‌వీడ్) 250 మీ.లీ కలిపి ఒక ఎకరా విస్తీర్ణంలో పిచికారం చేయాలన్నారు. మొక్కజొన్న ప్రీఎమేర్జెన్స్‌గా మొక్కజొన్నలో కలుపు నివారణకు అట్రజిన్ 50 శాతం పొడి (అట్రాటాఫ్) 5.0 గ్రా. లీటరు నీటికి (ఒక కిలో ఎకరాకు) మొక్కొజొన్నవిత్తిన 2 రోజుల లోపు బూమిలో తేమ ఉన్నప్పుడు భూమిపై పిచికారి చేయాలన్నారు. పోస్ట్ ఎమేర్జెన్స్‌గా మొక్కజొన్నలో కలుపు నివారణకు టేంబోట్రియాన్ ద్రావకం(లాడిస్) 115 మీ.లీ, అట్రజిస్ 400 గ్రా.లు లేదా హాలో సల్ప్యూరాన్(సెంప్రా) 36 గ్రా. అట్రాజిన్ 500 గ్రాములు లేదా టోప్రమిజోన్ (టింజర్) 36 మి.లీ అట్రాజిన్ 500 గ్రాములు లేదా మీసోట్రయోన్, అట్రజిన్ (కలారీస్ ఎక్స్ ట్రా) 1400 మి.లీ. ఎకరాకు పిచికారి చేయాలన్నారు. రైతులందరు పైన తెలిపిన సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడి పొందాలని కోరారు.

నర్సంపేట వార్త
నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

# అక్రమ అరెస్టు బాదితున్ని పరామర్శించిని దుష్యంత్‌రెడ్డి

నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త



నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటంలో కలెక్టర్ ఆఫీసు ముట్టడిలో భాగంగా బీఆర్ఎస్‌వీ నర్సంపేట టౌన్ ప్రెసిడెంట్ దేవోజు హేమంత్, బీఆర్ఎస్ యూత్ నాయకులు కమల్‌ను అక్రమ అరెస్టు చేయగా వారిని పోలీస్‌స్టేషన్‌లో నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్‌రెడ్డి పరామర్శించారు. వారితో పాటు నర్సంపేట పట్టణ యూత్ జనరల్ సెక్రటరి నాయిని వేణు, 9వ వార్డు యూత్ అధ్యక్షులు గొడిశాల అనిల్, పట్టణ యూత్ ప్రచార కార్యదర్శి బీరం అనంతరెడ్డి, 17వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పల్నాటి సందీప్, అగస్టీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అరెస్టులు దుర్మార్గమైన చర్య

ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి

నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త




అర్ధరాత్రి 12 గంటల సమయంలో తమ పార్టీ విద్యార్థి సంఘం నాయకుడు జన్ను రమేష్‌ను చెన్నారావుపేట పోలీసులు ఆకారణంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి తెలిపారు.అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కారణం లేకుండా అరెస్టు చేసి,నెక్కొండ పోలీస్ స్టేషన్,మరియు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌కు తిప్పుతూ ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.ఈ సందర్భంగా 5-7-2024రోజున నర్సంపేట మండలం మాదన్నపేటలో అత్యవసరంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజా ఉద్యమాలు చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపినట్లుగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమాలను అణచివేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నదని, నిర్బంధ పాలన కొనసాగిస్తే రాన్ను రోజుల్లో ప్రజా ఉద్యమాలు వెల్లువాలో కాంగ్రెస్ పార్టీ కొట్టుకపోవడం ఖాయమన్నారు.అక్రమంగా అరెస్టు చేసిన ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్‌ను మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, పార్టి నాయకులు కేశెట్టి శ్రీనివాస్, గుర్రం రవి, ఆకుల రాజేందర్, దండు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



**దుగ్గొండి, జులై 5, ప్రభాతవార్త** ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని మాతృత్వ ఆరోగ్య పౌష్టికాహార ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వుక్రవారం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించాలన్నారు. తల్లి పిల్లల సంరక్షణను చూసుకోవాలన్నారు. శిశు మరణాలు, తల్లుల మరణాలు జరగకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీస్త్రీల బాలింతల రికార్డులను పరి శీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, మెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సమిత, యూడీసీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, జులై 5, ప్రభాతవార్త



నర్సంపేట మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా శ్రీనివాస్ మూడోసారి నియమించబడడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్‌గా మూడో సారి నియమించడానికి కృషి చేసిన నాయకులు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, పిసిసి సభ్యులకి జిల్లా అధికారి ప్రతినిధికి జిల్లా బాధ్యులకు నియోజకవర్గ బాద్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రజాప్రతినిధులకు, మాజీ ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కుండే కుమారస్వామి, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, జోరు వీరయ్య, తోట రాము, కన్నం సందీప్ పాల్గొన్నారు.

# నెక్కొండలో దళితుల భూమిలో రియల్టర్ల అక్రమ నిర్మాణాలు

నెక్కొండ, జులై 5, ప్రభాతవార్త



నెక్కొండ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 215లో దళితుల జీనవోపాధి కోసం 50 సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. నాటి నుండి అట్టి భూమిని సాగు చేసుకుంటున్న దళితులను దళితులను మభ్యపెట్టి పక్కనే గల మోతుబరి రైతులు ఆక్రమించడం జరిగింది. దానిని రైతులు రియల్టర్లకు విక్రయించడంతో వారు ప్రహరి గోడలు, బిల్డింగులు నిర్మించడం జరుగుంది. ఇట్టి విషయమై వరంగల్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా నేడు డీఎల్‌పీవో వేదవతి పరిశీలించారు. దాదాపు 40మందికి చెందిన సర్వే నెంబర్ 215లోని భూమి వివరాలను 42 పేజీలతో కూడిన వివరాలను అందించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పంచాయతీ కార్యదర్శి సదానందం, బాధితులు, ఈదునూరి వెంకన్న, కందిక సతీష్, ఆకులపల్లి చిన్న సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మార్కెట్ చైర్మన్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన పాలాయి శ్రీనివాస్‌ని నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, ములకల మనీష్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నాయకులు న్యాతిని రాంప్రసాద్, పాల్స ప్రశాంత్, ఎదరబోయిన

# సింగరేణి బ్లాకుల వేలంను నిలిపివేయాలి

## వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

భూపాలపల్లి, జూలై05, (ప్రభాతవార్త)




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి బచావో నినాదంతో వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గణేష్‌చౌక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ప్రదర్శన చేపట్టారు. వామపక్ష పార్టీలు చేపట్టిన భారీ ర్యాలీకి ముఖ్య అతిథిగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్క సమ్మయ్య హాజరు కాగా సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలసి మాట్లాడారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగినటువంటి సింగరేణిని తెలంగాణలో కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని అన్నారు. సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని, వెంటనే సింగరేణిలో బొగ్గు వెలికి తీసే ప్రక్రియను సింగరేణికి ఇవ్వాలని, బొగ్గు బ్లాకులను వేలం వేయరాదని డిమాండ్ చేశారు. ఇందు కోసం తమ వంతు బాధ్యతగా తెలంగాణ ప్రభుత్వం కూడా నిలబడాలని కోరారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం వేలం పాట నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, లేని పక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కంటాక్స్ రద్దు చేస్తామని ప్రకటించి నేడు సింగరేణి లేకుండా చేసే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు సోతుకు ప్రవీణ్‌కుమార్, జి శ్రీనివాస్, ఎం విజేందర్, క్యాతరాజు సతీష్, మాతంగి రాంచందర్, ఆసీప్‌పాష, వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంత్, దేవేందర్, రవికుమార్, రాంచందర్, తాళ్ల పోషం, నేరేళ్ల జోసఫ్, రమేష్, లావణ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎంఎల్ఎ పరామర్శ

భూపాలపల్లి, జూలై05, (ప్రభాతవార్త)



భూపాలపల్లి నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కాసీంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన వట్టెపల్లి రాజయ్య కుమారుడు అవినాష్ కుటుంబాన్ని, రాంనగర్ గ్రామ వాస్తవ్యులు బందారి పోషయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని, మిడిదొడ్డి ప్రేమ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. అదే విధంగా 2వ వార్డు కౌన్సిలర్ ఆకుదారి రాయమల్లు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి రాగా వారి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ , మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు ఉన్నారు.

# స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం

## విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ...
## -విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు...
## -కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

కాటారం, జూలై 5, (ప్రభాతవార్త)



స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో స్వయంకృషి ఫౌండేషన్ కొట్టె సతీష్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పాఠశాల ప్రారంభ సమయంలోనే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కొందరు స్నేహితులు ద్వారా ఇస్తున్నామని, వాటిని సరిగా వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి కాటారం మాట్లాడుతూ..విద్యార్థులే దేశానికిత పట్టుకొమ్మలు అని దేశాభివృద్ధిలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందని విద్యార్థులు అన్ని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన స్వయంకృషి బృందాన్ని డిఎస్పి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వయంకృషి సతీష్‌కి వారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి

## -పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు బద్రినారాయణ

మహబూబాబాద్ రూరల్,జూలై5,(ప్రభాతవార్త)

ఉపాధ్యాయ బదిలీ, పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా డిఈవో కార్యాలయంలో సిబ్బంది చేసిన తప్పిదాలకు ఉపాధ్యాయులు అవమానానికి గురయ్యారన్నారు. ఎస్సి మహిళలకు కేటాయించిన రిజర్వేషన్లు తప్పుగా చేసి జనరల్ కోటాలో జాబితాను విడుదల చేశారన్నారు. దీంతో ఎనిమిది మంది ఉపాధ్యాయులు తమకు ప్రమోషన్ వచ్చిందని సంబరపడ్డారని వారికి సన్మానాలు కూడా జరిగాయన్నారు. ఇంతలోనే తిరిగి పదోన్నతులు రద్దుచేసి ఎస్‌జిటిలుగా వెళ్లమనడం సరికాదన్నారు. కార్యాలయంలో జరిగిన తప్పు మూలంగా ఉపాధ్యాయులు అవమానానికి గురయ్యారన్నారు. విద్యాశాఖ అధికారులు కొత్తగా పదోన్నతులు కల్పించిన ఎస్సి మహిళ పదోన్నతులు అలాగే ఉంచి రివర్స్ చేసిన ఎనిమిది మందిని స్కూల్ అసిస్టెంట్‌లుగా కొనసాగించాలని కోరారు. అనంతరం సంబంధిత వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, బాధిత ఉపాధ్యాయులు సుధాకర్, విషువర్దన్‌రెడ్డి, శ్రీనివాసచార్యులు, విజయ్‌కుమార్, ప్రసాద్, నాగేశ్వర్‌రావు, నాగరాజు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యకు చిరునామా గొర్లవీడు ప్రభుత్వ పాఠశాల

## -ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి ఉపాధ్యాయబృందం చేయూత.

భూపాలపల్లి రూరల్, జూలై 5, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థిని మారెపల్లి అక్షిత పదవ తరగతి పరీక్షల్లో 9.8 జిపిఎ సాధించి ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ విద్యలో అగ్రగామిగా నిలిచిన ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించిన సందర్భంగా గురువారం మధ్యాహ్నం జడ్.పి.హెచ్.ఎస్ గొర్లవీడులో ఏర్పాటుచేసిన సన్మాన, అభినందన కార్యక్రమ సమావేశానకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. అనిత అధ్యక్షత వహించగా విద్యార్థిని అక్షిత, అక్షిత తల్లిదండ్రులు రాజేందర్, తిరుమల పాల్గొనగా ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ పాల్గొని కుమారి అక్షితను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ గొర్లవీడు పాఠశాలలో అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు, విషయ నిపుణులు ఉండి నాణ్యమైన విద్యను బోధించడం వల్ల ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో అందించే సౌకర్యాలైన ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజన పథకం, యూనిఫార్మ్స్, ట్రావెలింగ్ అలవెన్సు, తదితర సౌకర్యాలు ఉపయోగించుకొని విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందుకోవాలని తల్లిదండ్రులను కోరారు. గొర్లవీడు పాఠశాలలో 10వ తరగతిలో మారెపల్లి అక్షిత 9.8 జిపిఏ సాధించి జిల్లాలోనే రెండవ స్థాయి ర్యాంక్‌లో నిలిచిన కుమారి అక్షిత నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినిపై చదువులు చదివేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత మరియు ఉపాధ్యాయ బృందం ఎంతగానో ప్రోత్సాహిస్తు, అందరూ సహాయ సహకారాలు అందించి, అక్షిత చదువుకు ఆటంకం కలగకుండా ఉండేందుకు, ప్రోత్సాహకంగా అక్షితకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగినది. అక్షిత తన అంతిమ లక్ష్యమైనా ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి ఉన్నత ఉద్యోగం సాధించేంత వరకు పటుదలతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించాలని, అందుకు తగిన కృషిచేసి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ విద్యార్థిని కోరారు. గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు. విద్యార్థిని అక్షితను అభినందించారు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి. అనిత మరియు ఏంఈఓ లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం ఆర్. సుభాకర్ రెడ్డి, కే. దేవదాసు, ఏ. జయప్రకాష్, కే. శంకర్రావు, పి. శంకర్రావు, బి. వెంకటేశ్వర్లు, కే. వంశీరెడ్డి, కే. వాసుదేవ్, ఎం. నవనీత్ కుమార్, కుమారస్వామి, మాలతి, రమాదేవి, మేనక రియాజ్, సుధాకర్ రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరంపై పోలీసులదాడి

*గార్ల, జూలై5 (ప్రభాతవార్త):*



ప్రభుత్వనిషేధిత గుడుంబా తయారి స్థావరంపై పోలీసులు దాడిచేసి గుడుంబాను పట్టుకొని, వ్యక్తిపై కేసునమోదు చేసిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి బాలాజీతండాలో పోలీస్‌సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించగా గ్రామానికి చెందిన అజ్మీర రేనా ఇంట్లో నిషేధిత గుడుంబా8లీటర్లు, 150లీటర్ల బెల్లపానకం బయటపడింది. బెల్లపానకంను ధ్వంసంచేసి నాటుసారాను సీజ్‌చేసి బాధితవ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మురుగు కాలువలో స్వయంగా టీమోఫాస్ చల్లిన డియంహెచ్‌వో**

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై5,(ప్రభాతవార్త*

వర్షాకాలం సమీపించినందున సీజనల్‌వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి సూచించారు. శుక్రవారం ఫ్రైడే-డ్రైడే సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని కృష్ణకాలనీ సబ్‌సెంటర్, పత్తిపాక నందు డ్రైడే నిర్వహించి స్వయంగా డియంహెచ్‌వో టీమోఫాస్‌ను చల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వ వలన సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, బోదకాలు, మెదడువాపు, చికెన్ గునియా తదితర వ్యాదులు వ్యాప్తి చెందుతాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలను చైతన్యపరుస్తూ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని ఈ క్యాంపులో ఎన్‌సిడి రీ స్క్రీనింగ్ ఫాల్‌అప్ ట్రీట్‌మెంట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్, డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, కృష్ణకాలనీ ఎంఎల్‌హెచ్‌పి నితిన్‌గౌడ్, సిస్టర్లు బబిత, లలిత, మెప్మా రిసోర్స్ పర్సన్, అంగన్వాడి టీచర్, ఆశాలు పాల్గొన్నారు.

## కిషన్‌నాయక్‌కు సన్మానం

*మహబూబాబాద్,జూలై5,(ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విశేషసేవలందించి ఇటీవల పదవీవిరమణ పొందిన గుగులోతు కిషన్‌నాయక్‌ను శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని వెన్నం లక్ష్మారెడ్డి కాంప్లెక్స్‌లో యాపసీతయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తితో పాటు పెదప్రజల శ్రేయస్సుకై నిరంతరం కృషిచేశారని అన్నారు. అతన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్(ప్రింటర్స్ ఉపేందర్, వంశీసెలూన్ రంగన్న, రెడ్డి ప్రింటింగ్‌ప్రెస్ గౌస్, అనూష టైలర్‌షాపు శ్రీను, నాగముని, మోసంగి మురళి, బద్రి, నరోత్తంరెడ్డి, చిత్తారి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బోలేబాబా ఘటన ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాలి

*గార్ల, జూలై5 (ప్రభాతవార్త):*



121మంది మృతిచెంది, ఎందరో గాయాలపాలైన బోలే బాబా ఘటన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యమేనని అందుకు ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాలని విశ్వబ్రాహ్మణ సమాజం వ్యవస్థాపకులు జంపాలవిశ్వ శుక్రవారం ఒక ప్రకట నలో డిమాండ్ చేశారు. బోలేబాబా ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు 30లక్షలు, గాయ పడిన కుటుంబాలకు 10లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పేర్కొన్నారు. మూఢనమ్మకాలను పెట్టుబడిగా పెడుతు ప్రజలను అజ్ఞానం, అంధకారంలోకి నెట్టివేస్తున్న బాబాలను ప్రభుత్వం నియంత్రించాలని, ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తు యూపి ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని, బోలేబాబా ఆస్తులను జప్తుచేసి మరణించిన, గాయపడిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## గుడుంబా జోలికి వెళ్లొద్దు

**-కటకటాల పాలు కావొద్దు**

**-సిఐ హతిరాం**

*మరిపెడ,జూలై5,(ప్రభాతవార్త*



ప్రజలు గుడుంబా జోలికి వెళ్లి కటకటాల పాలు కావొద్దని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాధావత్ హతిరాం ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఎడ్జెర్ల శివారు పూసలతండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి రెండు క్వింటాళ్ల నల్లబెల్లం, 10కేజీల పటికను స్వాధీనం చేసుకొని 20లీటర్ల గుడుంబా, 500లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గుడుంబా కాచిన, విక్రయించినా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ వ్యాపారాలైన నల్లబెల్లం, గుట్కా, అక్రమ ఇసుక, రేషన్‌బియ్యం, గంజాయి రవాణ లాంటి వ్యాపారాలు చేస్తే సహించేది లేదన్నారు. చట్టందృష్టిలో అందరు సమానులే అన్నారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో సుఖసంతోషాలతో జీవితాన్ని గడుపుకోవాలన్నారు. అతి తక్కువ కాలంలో అధిక డబ్బులు సంపాదించాలనే దురాశతో జైలుపాలు కావొద్దన్నారు. మీ ప్రాంతాలలో అక్రమ వ్యాపారాలు ఎవరు చేసినా తమకు తెలియజేయాలని చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై ఎం.డి తాహెర్‌బాబా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

**-బాలికల కళాశాల ప్రిన్సిపల్ సదానందం**

*మహబూబాబాద్,జూలై5,(ప్రభాతవార్త*

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. శుక్రవారం స్థానిక కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివిన వారికి స్కాలర్‌షిప్, ఉచితంగా హాస్టల్ సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపక బృందం అన్ని వసతులతో కూడిన విశాలమైన ప్రాంగాణం ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకబృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

*గార్ల, జూలై5 (ప్రభాతవార్త):*



మండల పరిధి నగరం గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గ్రామకమిటి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం నగరం ప్రాథమిక పాఠశాలలో గ్రామకమిటి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రున్వాల్ రూప్‌సింగ్, ఆర్ అజయ్,లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తు పునాదిబాటలు వేశారని, అంకితభావంతో చేసిన విద్యను పిల్లలు, సేవలను గ్రామస్తులు గుర్తుంచుకుంటారని ఈసందర్భంగా కమిటి సభ్యులు భావోద్వేగాలకు లోనై కొనియాడారు. బదిలీపై ఎక్కడికి వెళ్ళిన పిల్లల మంచి భవిష్యత్‌ను కోరుకుంటామని, గ్రామస్తులు అందించిన మమకారం ఆత్మీయత వీడ్కోలును మరిచిపోలేమని బదిలీ ఉపాధ్యాయులు అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు ఎర్రయ్య, బుచ్చిరాములు, జంపన్న, అబ్బయ్య, సమ్మయ్య, సుశీల, సమ్మక్క, తదితరులున్నారు.

## విషజ్వరాల భారినపడిన గ్రామస్తులకు వైద్యంఅందించాలి



*గార్ల, జూలై5 (ప్రభాతవార్త):*

వర్షాకాలం మొదలై చిన్నపాటి వర్షాలకే గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి విషజ్వరాల భారినపడి బాధపడుతున్న గ్రామస్తులకు సరియైన వైద్యం అందించాలని న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి సక్రు డిమాండ్ చేశారు. మండల కమిటి ఆధ్వర్యంలో గ్రామాలలో పర్యటించి జ్వరబాధితులను పరామర్శించి మాట్లాడారు. చిన్నకిష్టాపురం పంచాయితీ మంగలితండా, ఎస్టికాలనీలో గత15 రోజులుగా జ్వరాలతో మంచానపడి బాధపడుత న్నారని, వైద్యసిబ్బంది వైద్యం అందించిన పాపానపోవడం లేదని, ఇటు పంచాయితీ గ్రామపారిశుద్ధ్యం సరిగా లేకపోవడంతో మురుగునీరు, దోమలతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం గ్రామంలో శానిటేషన్, బ్లీచింగ్, ఫాగింగ్ నిర్వహించాలని, వైద్యం సిబ్బంది హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడలా గ్రామపంచాయితీ, పిహెచ్‌సి ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జ్వరాలభారిన సిరి, వేణుగోపాల్, సరతి, హనీ, రామ్‌సింగ్, బుజ్జి, భిక్షం, సోనా, వీరు, కమల, కవిత, బిందు, సింధు, హారిక, తదితరులను సందర్శించినట్లు ఆయన పెర్కోన్నారు.

## జులై 10న జాతీయ కార్మికుల కోరికల దినం

**-సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని స్కీం వర్కర్లకు కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జులై 10న జాతీయ కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లాకార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో టీ.ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి గత పది సాగించుకున్న ప్రైవేటు విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే బొగ్గు గనుల ప్రైవేటీకరణకు పూనుకున్నది. నాలుగు లేబర్‌కోడ్లను అమలు చేస్తాము అని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. కార్మికుల కనీస వేతన 26వేల రూపాయలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లాంటి వాటి సాధనకు పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటయిన ఆరు నెలలు దాటింది. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. కార్మికుల కనీస వేతనాలు ఊసేలేదన్నారు. పైగా అంగన్వాడీలను అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి అన్యాయంగా ఇంటికి పంపిస్తున్నది. మంత్రి గారు మాటల్లో రెండు లక్షలు ఇస్తామని చెబుతూ ఆచరణలో లక్ష రూపాయలకు జీవో ఇచ్చి బలవంతంగా రిటైర్మెంట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిజెపి బాటలోనే ప్రయాణిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుంది. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశలకు పరీక్షలు నిర్వహిస్తామని నిర్ణయించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికుల కోరిక దినోత్సవం సందర్భంగా ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్‌రెడ్డి, బొట్ల చక్రపాణి, పుల్ల అశోక్, పెండ్యాల రవి, బొల్లారపు సంపత్, రజిత, జిల్లా కమిటీ సభ్యులు యాకయ్య, బానోతు వెంకన్న, పల్లె రామన్న, రాజేష్, కే. జమున, కే.రమాదేవి, యన్.శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విస్తృతంగా పర్యటన

*పర్వతగిరి, జులై 5, ప్రభాతవార్త*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ కే.వెంకటరమణ శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రాయపర్తి వర్ధన్నపేట మరియు ఆరోగ్య ఉప కేంద్రాలు మైలారం మురిపిరాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్వతగిరిలలో విస్తృతంగా పర్యటించి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవలు గురించి తెలుపుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటివ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు హైపటైటిస్ బి మొదలగు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నది కాబట్టి ఇంటింటి సర్వే చేసి జరగస్తులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని కోరారు.గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలను క్రమము తప్పకుండా అందించాలని తెలిపారు.ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ తావకానాలలో ప్రసవించటట్లు ప్రోత్సహించాలని కోరారు.30 సంవత్సరాల పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్ మధుమేహము కాన్సర్ మరియు మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు .ఎవరైనా సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని వారి పై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ నేహా ఫాతిమా, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ అనిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సైపర్వైజర్లు మాధవి, మేరీ, వసంత మరియు సిబ్బంది పాల్గొన్నార



## బలరాం నాయక్‌కు పీసీసీ, రామచంద్రనాయక్‌కు మంత్రిపదవి ఇవ్వాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జులై 5 ప్రభాతవార్త :*

మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్‌కు పీసీసీ అధ్యక్షపదవి, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్‌కు కేబినెట్‌లో మంత్రిపదవి ఇవ్వాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక కోఆర్డినేటర్ గుగులోతు దేవోజీనాయక్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రతీ మంత్రివర్గంలో లంబాడాలకు సముచిత స్థానం ఉండేదని, కానీ ఈసారి రాష్ట్ర కేబినెట్‌లో లంబాడాలకు ప్రాధాన్యం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేయూలో శుక్రవారం డా.గుగులోతు దేవోజీనాయక్ అధ్యక్షతన గిరిజన విద్యార్థి నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో దేవోజీనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడా గిరిజనులకు రాష్ట్ర కేబినెట్‌లో స్థానం లేకుండా పోయిందని, త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణలో తప్పకుండా డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్‌కు స్థానం ఖరారు చేయాలని కోరారు. అలాగే మహబూబాబాద్ ఎంపి పోరిక బాలరాం నాయక్‌కు పీసీసీ అధ్యక్షునిగా నియమించాలని పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తిచేశారు. ఇందిరమ్మ కాలం నుంచి సోనియమ్మ వరకు లంబాడాలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని ఎప్పుడూ కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉంటారని తెలిపారు. సమావేశంలో డా.ఎల్.సూర్యనారాయణ, వెంకట్‌నాయక్, రాజునాయక్, రమేష్‌నాయక్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు వెల్లడి

*ఎడ్యుకేషన్ కేయూ, జులై 5 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ రెండు, నాలుగు, ఆరవ సెమిస్టర్ పరీక్షలు మే, జూన్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు శుక్రవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి విడుదల చేశారు. ఇందులో 2వ సెమిస్టర్‌లో మొత్తం పరీక్షలు రాసిన విద్యార్థులు 1026, పాసైన విద్యార్థులు 429(41.81శాతం), 4వ సెమిస్టర్‌లో 1053పరీక్షకు హాజరుకాగా, 540మంది విద్యార్థులు (51.28శాతం) ఉత్తీర్ణత సాధించారు. 6వ సెమిస్టర్‌లో మొత్తం విద్యార్థులు 731మంది పరీక్షలకు హాజరు కాగా 526మంది విద్యార్థులు (71.96శాతం) ఉత్తీర్ణత సాధించారని రిజిస్ట్రార్ మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి, కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.నరసింహచారి, సహాయ పరీక్షలు నియంత్రణ అధికారి సౌజన్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్ల రమేష్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్షల విభాగం అధికారులు డా.గిరిప్రసాద్, డా.నహీదా పర్వీన్, డా.రాజు, డా.రాజశేఖర్, డా.భిక్షపి, డా.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, జులై 5 ప్రభాతవార్త :*

శుక్రవారం నుంచి ప్రారంభమైన పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచర్యా ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డా.బిఎస్.ఎల్.సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితో కలిసి క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీ, మహిళా పీజీ కళాశాల సందర్శించారు. అదేవిధంగా దూరవిద్య మూడవ సంవత్సరం పరీక్షలో మంచిరియాల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఇద్దరు మాల్‌ప్రాక్టీసు కింద బుక్‌చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి, అదనపుపరీక్షల నియంత్రణ అధికారి డా.ఎ.నరేందర్ తెలిపారు.

## పార్లమెంట్ సాక్షిగా హిందువులపై ఆరోపణలు దారుణం

**-కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ హిందు సమాజానికి క్షమాపణ చెప్పాలి**

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి.యంత్‌లాల్**

*పరకాల, జులై 5, ప్రభాతవార్త*

భారత దేశ పార్లమెంట్ సమావేశాల్లో సభా హుందాతనాన్ని మరిచి పార్లమెంటక్ష సాక్షిగా హిందువులపై హిందు ఉగ్రవాదం అని హిందువులను అవమాన పరుస్తూ ఆరోపణలు దారుణం, పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ హిందు సమాజానికి క్షమాపణ చెప్పాలని బాజపా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పి.జయంత్‌లాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ పార్లమెంట్‌కు రాహుల్‌గాంధీ హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన విషయం మరిచినట్టున్నారని అన్నారు. హిందువులు హింసకు వ్యతిరేకమని, దేశంలో ప్రతి హిందువు భక్తి శ్రద్ధలతో పూజించే దేవతలను, అమ్మవార్లను కాంగ్రెస్ నేతలు తూలనాడడం, కాంగ్రెస్ నేతల వాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ ఇతర పీడిత వర్గాలను చేసిందని, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల వ్యతిరేక పార్టీయని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆనాడే చెప్పాడని, ఆనాడే నెహ్రూ విధానాలు నచ్చక అంబేద్కర్ రాజీనామా చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ హుందు సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని జయంత్‌లాల్ డిమాండ్ చేశారు.

## బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటిన ఎంపీడీవో

*పర్వతగిరి, జులై 5, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మెగా ప్లాంటేషన్ సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో శంకర్ నాయక్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి, ఎంపీఓ శ్రీనివాస్, ఏపివో సుశీల్ కుమార్, సెక్రెటరీ రఘు, బస్టాండ్ కంట్రోలర్ వెంకటేశ్వర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కేయూ ఈసీ మెంబర్‌గా నియమితులైన ఆచార్య సురేష్‌లాల్‌కు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, జులై 5 ప్రభాతవార్త :*

కేయూ అర్థశాస్త్ర విభాగంలో గిరిజన పరిశోధక విద్యార్థులు మాలోతు వెంకట్‌నాయక్, భూక్య రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆచార్యసురేష్‌లాల్‌ను సన్మానించారు. కేయూ క్యాంపస్ ప్రిన్సిపాల్, అర్థశాస్త్ర విభాగం హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య బానోతు సురేష్‌లాల్‌ను తెలంగాణ ప్రభుత్వం కేయూ పాలకమండలి సభ్యులుగా నియమించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డా.సూర్యనారాయణ, డా.ప్రసాద్, డా.చందులాల్, డా.దేవోజీనాయక్, డా.కొర్ర రాజేందర్‌నాయక్, డా.సుజాత, డా.మహేందర్, డా.విజయ, డా.వెంకట్, రాజునాయక్, గుగులోతు రమేష్‌నాయక్, అంగోతు వీరన్న, రాజేశ్వర్, రాజ్‌కుమార్,పాల్గొన్నారు.

## అంగీకార పత్రాన్ని అందచేసిన కేయూ పాలకమండలి సభ్యులు

*ఎడ్యుకేషన్ కేయూ, జులై 5 ప్రభాతవార్త :*

కేయూ నూతన పాలకమండలి సభ్యులు తమ అంగీకారపత్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి అందచేశారు. గురువారం తెలంగాణరాష్ట్ర విద్యా విభాగం నుంచి ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి నూతన పాలకమండలి సభ్యులతో శుక్రవారం సాయంత్రం విశ్వవిదానయలయ కమిటీ హాల్‌లో కలిసారు. అనంతరం వారి అంగీకారాన్ని తెలియచేస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డికి పత్రాలను అందచేశారు. వీరిలో ఆచార్య బానోతు సురేష్‌లాల్, డా.భీమరాథి సుకుమారి, డా.బొద్దిరెడ్డిరమ, డా.మల్లం నవీన్, కె.అనితరెడ్డి, డా.చిర్ర రాజు, పుల్లూరి సుధాకర్ ఉన్నారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి తమ అభినందనలు తెలియచేశారు. అలాగే ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యతోపాటు పలువురు బోధనా బోధనేతర సిబ్బంది నూతన పాలకమండలి సభ్యులను అభినందించారు.

## బీజేపీ నేత హఠాత్ మరణం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

కొత్తకొండ గ్రామంలో బీజేపీ నేత గుండెపోటుతో హఠాత్ మరణం చెందాడు. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ్రపకారం బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోదల సంపత్ తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్ మరణం చెందడంతో గ్రామ ప్రజలందరూ దిగ్భ్రాంతి గురయ్యారు. మృతుడు గతంలో తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర వహించి గ్రామంలో అన్ని కార్యక్రమాల్లో చురుకుగా ఉండడం అందరితో కలిసి మెలిసి ఉండడం బీజేపీ పార్టీకి మండల ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తించడం, బండి సంజయ్‌కి అత్యంత సన్నిహితుడుగా, బీజేపీ పార్టీ యువ నాయకుడిని కోల్పోఇయిందని జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పృధ్వీరాజ్ గౌడ్, మండల బీజేపీ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కేసముద్రంరూరల్, జూలై 5, ప్రభాతవార్త



మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన రావుల రవిచందర్‌రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ఆ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మానుకోట లయన్స్ క్లబ్, రెడ్‌క్రాస్‌సొసైటి శాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పలకలు, గ్లాసులు, బలపాలు, అంగన్వాడి స్కూల్‌కు మోడ్రన్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా రవిచందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నానని, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషిచేశానన్నారు. తన తల్లిదండ్రుల పేరు మీద ఉన్నతపాఠశాలకు 20గుంటల స్థలాన్ని కూడా ఇచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం అభినందించి కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, చాడ అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జగన్మోహన్‌రావు, రంజిత్‌రెడ్డి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ వరప్రసాద్, గొర్రె వెంకన్న, ఆకుల సోమయ్య, కనకయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయ బృందం, కార్యదర్శి దర్గయ్య, అంగన్వాడి టీచర్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కేసముద్రంరూరల్, జూలై 5, ప్రభాతవార్త




బాలికలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ మహేశ్వరి, అరుణ, సౌజన్య, సంధ్యారాణి, రాకేష్‌లు అన్నారు. సంకల్ప- మహిళా సాధికారత కేంద్రం వందరోజులు అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కల్వల జెడ్పిహెచ్‌ఎస్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాజంలో రక్షణ కోసం నూతనంగా వచ్చిన చట్టాలపై ఫోక్సో చట్టం, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, బాల్య వివాహాల చట్టాలపై అవగాహన, హెల్ప్‌లైన్ నెంబర్స్ 100, 181, 1098ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక ప్రిన్సిపాల్ ఏకాంబరం, ఉపాధ్యాయ బృందం, బరోసా లీగల్ అడ్వైజర్ సాహితి, అంగన్వాడి టీచర్ రజిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మృతి

కేసముద్రం రూరల్,జూలై5,ప్రభాతవార్త



ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని కోరుకొండపల్లి గ్రామా నికి చెందిన జిలకర అనురాధ(17) మృతి చెందింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన అనురాధ పరీక్షల్లో ఫెయిల్ అయిన కారణంగా మనస్థాపం చెంది గత నెల 28న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎలుకల మందు త్రాగి ఆత్మహత్యయత్నం చేసింది. గమనించిన తల్లిదండ్రులు ఆమెను హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించింది. ఎఎస్సై కృష్ణమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ధరఖాస్తుదారులకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలి

కేసముద్రం, జూలై 5, ప్రభాతవార్త



కొత్త రేషన్ కార్డుల కొరకు ధరఖాస్తులు చేసుకున్నవారందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని ఎంసిపిఐయు, ఎఐసిటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం కేసముద్రం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల కొరకు ధరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఆ పనులు చేయకపోవడంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే రేషన్‌కార్డుల్లో మార్పులు చేర్పులు సరిచేయాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు జారీ చేయాలన్నారు. రేషన్‌కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం ఇదే విధమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తే దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, బి సూరయ్య, డి రమేష్, ఎస్ మల్లయ్య, ఎ రమేష్ పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

మహబూబాబాద్,జూలై5,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని పత్తిపాక రోడ్డులో నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో 'మా గోడు ఎవరికి పట్టింపు లేదా?' అనే కథనాన్ని వార్త దినపత్రికలో ప్రచురించగా వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ నీరు నిల్వ లేకుండా జేసిబి సహాయంతో మరామత్తు చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో కృషిచేస్తున్న వార్త దినపత్రిక విలేఖరిని అభినందించారు. అదేవిధంగా వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## రమీల ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై5,ప్రభాతవార్త

సిపియం పార్టీ మహిళా కార్యదర్శి, సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వేర్పుల రమీల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె ప్రథమ వర్ధంతి సందర్భంగా 30వ వార్డులోని హనుమంతరావునగర్ కాలనీలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యురాలు గాడిపెల్లి ప్రమీల, చీపిరి యాకయ్య, సూర్నపు సావిత్రి, సర్వయ్య, భద్రమ్మ, ఉపేంద్ర, దుర్గమ్మ, శంకర్, రాము, చింటూ, రేణుక, పార్వతి, రమేష్, సునీత, యాకమ్మ, వేర్పుల అనిల్, బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

కొత్తగూడ, జూలై 5, ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించి అంకితభావంతో విధులు నిర్వహించేలా విద్యాశాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పూనెం సందీప్‌కుమార్, మల్లెల సారయ్యలు డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం ఎమ్మార్వోకి వెళ్లి వినతిపత్రం అందజేసారు. అనంతరం మాట్లాడుతూ కొత్తగూడ మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినందున ఇక్కడి పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులంతా ఆదివాసీ గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని, వారికి నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. మండలానికి శాశ్వత ఎమ్మీఓను నియమించాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు తమ వృత్తిపై గౌరవంతో విధులు నిర్వహించాలన్నారు. సమయపాలన పాటించకుండా ఇష్టారీతిగా పాఠశాలలకు రావడం, విద్యార్థులతో స్వంత పనులు చేయించుకోవడం వంటి వాటిని మానుకోవాలన్నారు. పాఠశాలలపై అధికారుల నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని డిమాండ్ చేసారు.

## బాలుడికి పాముకాటుతో ఏరియా ఆసుపత్రిలో చికిత్స

బయ్యారం,జూలై5,ప్రభాతవార్త



మండలంలోని కొయగూడెం పంచాయతీ పరిధిలోని చంద్రబంధం తండాలోని గుగులోతు అమిన-శారద దంపతుల చిన్నకుమారుడు అభి... గురువారం సాయంత్రం త్రాచు పాము కాటువేసింది. గమనించిన తల్లిదండ్రులు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాలుడు క్షేమంగా ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. వర్షాకాల సీజన్ కావడంతో క్రిమికీటకాలు రోడ్లపైకి వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయి

బయ్యారం,జూలై5,ప్రభాతవార్త

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ విమర్శించారు. ఈ నెల 6న సంగారెడ్డిలో జరిగే పిడియస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్య అందకుండా దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా నూతన ప్రభుత్వం దృష్టిసారించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్, అభిలాష్, వినేష్, పూర్ణేశ్వర్, భరత్, రహింపాషా,



# మహిళాశక్తి పథకంతో మహిళల ఆర్థికప్రగతి పెంచాలి

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నందున అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం కింద రుణాలను మంజూరు చేసేందుకు చేపట్టబోయే యూనిట్లపై అధికారులకు, బ్యాంకర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా శక్తి పథకం కింద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మైక్రో ఎంటర్ప్రైజస్ కింద 6990యూనిట్లు, పాడిపరిశ్రమ అభివృద్ధి కింద 6వేల యూనిట్లు, పాడిగేదెలు, కోళ్ల పెంపకం కింద 1200పౌల్ట్రీ యూనిట్లు, ఫుడ్‌ప్రాసెస్ కింద వంద యూనిట్లు మంజూరు చేసేందుకు ప్రాధాన్యతనిచ్చి ప్రణాళిక రూపొందించా మన్నారు. బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో మండలస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. పాడి పరిశ్రమకు అవకాశాలు మెండుగా ఉన్నందున గేదెల మంజూరులో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. పాడిగేదెల యూనిట్స్ మంజూరు చేయడంలో గతంలో ఒక పడిగేదెతో ఉపాధి పొందుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మార్కెట్‌లో నాటుకోళ్లకు మంచి డిమాండ్ ఉందని, కోడిపిల్లల తయారీ యూనిట్లను ఎంపిక చేసుకోవాలన్నారు. రుణం పొందేవారు మహిళా శక్తిసంఘంలో సభ్యురాలు



అయితే చాలని బ్యాంక్ రుణాలు పొందేందుకు అర్హత ఉంటుందన్నారు. జిల్లాలో ఇటీవల మహిళలచే యూనిఫామ్ దుస్తులను కుట్టించేందుకు 52యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని విజయవంతంగా చేపడుతున్నారన్నారు. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు 125రకాల యూనిట్లు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ రంగమైనా అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నవారికి అవకాశాలు కల్పించాలని, ఆసక్తి ఉన్న వారిని ఎంపికచేస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఒకవారంలోగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర అవగాహనతో రుణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్ప, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, ఏపీ డి శ్రీనివాస్, జిల్లలోని వివిధ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

వనమహోత్స వంలో నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమా వేశపు హాలులో వన మహోత్స వ కార్యాక్రమంపై అటవీ, పంచాయతీ రాజ్, పోలీస్, విద్య ఆబ్కారీ, హార్టికల్చర్, వ్యవసాయ, ఇరిగేషన్, మైనింగ్, మున్సిల్, సింగరేణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించినట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులు వెంబడి రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, రహదారుల వెంబడి మొక్కలు నాటేటప్పుడు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి కుటుంబంలో జరిగే ఏదేని శుభకార్యాలకు తప్పనిసరిగా మొక్కలు నాటే విధంగా అవగాహన కల్పించాలన ఆయన సూచించారు. గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని, మొక్కలు



పంపిణీ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయా లని ఆదేశించరు. నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు చేపట్టాలని పేర్కొ న్నారు. నాటిన మొక్కలు వంగి పోకుండా సపోర్టుగా కర్రలు పెట్టాలని, ప్లాంటే షన్ చేయగానే జియో ట్యాగింగ్ చేయడంతో పాటు టీజీఎఫ్ ఎంఐఎస్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నర్స రీలు, అటవీ, సింగరేణి సంస్థలో మొక్కలు సమృద్ధిగా ఉన్నాయని కొనుగోలు చేయాల్సి న అవసరంలేదని అన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు వేయాలని తెలిపారు. ప్రధాన రహదారుల పక్కన మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం స్థలం గుర్తించాలని మున్సి నల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్ డిపిఓ నారాయణరావు, ఉద్యానవనశాఖ అధికారి సంజీవ రావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిఎస్పి నారాయణపాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్‌లకే ప్రత్యేక అది .కారులుగా బాధ్యతలు అప్పగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో శుక్రవారం జనగామ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఉదయం కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ నుంచి బాధ్యతలను స్వీకరించారు.

## ఆసుపత్రుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**-జిల్లా వైద్యఆరోగ్యవాఖ అధికారి కళావతిబాయి**

మహబూబాబాద్,జూలై5,ప్రభాతవార్త



ప్రతి ఒక్క ఆసుపత్రుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి బి.కళావతిబాయి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని అమ్మ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ధరల పట్టిక, అర్హత లేని సిబ్బందితో హాస్పిటల్ నిర్వహిస్తున్నందున నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మెనేజ్‌మెంట్‌కు సంబందించిన పరికరాలు అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలు పాటించాలన్నారు. హాస్పిటల్‌కు వాహనాలు నిలుపడం కోసం తప్పకుండా పార్కింగ్ స్థలం ఉంచాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్‌రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి వైపు అడుగులు వడివడిగా...

మొదటి పేజి తరువాయి

ఏళ్లుగా కలలు కంటున్నా ఏటూరునాగారం మండల కేంద్రంలో బస్‌డిపో నిర్మాణానికి దస్త్రాలు వేగంగా కదులుతున్నాయి. ఏటూరునాగారం మండల కేంద్రంలో పాత టిజి ఆర్టీసీ బస్టాండ్‌ను ఆర్టీసి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. టిజి ఆర్‌టిసి బస్ డిపో నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్టీసీ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బస్సు డిపోకి కావాల్సి న బంకు, వాహనాల సర్వీసింగ్ షెడ్, సిసి రోడ్డు వంటి నిర్మాణ పనులకు సంబంధించిన డిజైనింగ్ నమూనా ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని సంబంధిత అధికారులను సూచించారు.

మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్ స్థల పరిశీలన

**ఏటూరునాగరం మండల కేంద్రంలో బస్‌డిపో నిర్మాణ స్థలం పరిశీలన ముగించిన జిల్లా కలెక్టర్**

మంగపేట మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో టిజిఆర్టీసి బస్టాండ్‌ను నిర్మించుటకు స్థలం పరిశీలించారు. వెంటనే బస్టాండ్ నిర్మాణం కొరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టిజిఆర్టీసి అధికారులను ఆదేశించారు. బస్టాండ్ నిర్మాణం జరిపే ప్రాంతంలో నిర్మాణానికి ఆటంకంగా ఉన్న 3 విద్యుత్తు స్తంబాలను మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

**- తహాశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన కలెక్టర్ -**

కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం అయ్యారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్‌వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మండల అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరూ కూడా వ్యాదుల బారిన పడకుండా అప్రమత్తతతో పర్యవేక్షించాలని, సీజనల్ వ్యాదులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. వరద ముంపుప్రాంతాల్లో అనుక్షణం అప్రమత్తతో ఉంటూ ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి రక్షణ కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలను, వృద్ధులను, ఆనారోగ్యంతో బాధపడుతున్న వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు ముందుగానే తరలించాలన్నారు. అధికారులు తమ విధి నిర్వహణలో



సమయపాలన పాటించాలని తెలియజేశారు. ముంపు ప్రాంతాల్లో పునరావాస చర్యలు ముందస్తుగానే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలియజేశారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ప్రతి దరఖాస్తులో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఆప్‌లైన్, ఆన్‌లైన్, వాట్సాప్ ప్రతి దరఖాస్తులకు ఇన్వార్డ్ చేయాలన్నారు. కార్యాలయాలకు



వచ్చిన ప్రతి దరఖాస్తు స్వీకరించిన తేది, పరిష్కారమైన తేదిలు నమోదు చేయాలన్నారు. రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను పరిష్కారం చేసి సమయానికి దృవపత్రాలను ప్రజలకు అందించాలని సూచించారు. పారిశుద్ధ్యం విషయంలో ప్రతి గ్రామంలో అధికారుల నిత్యం పర్యటించాలని, ఎక్కడైనా రోడ్లపై నీరు నిలువ ఉండడం, డ్రైనేజి మూసుకుపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వంటివి జరిగినట్లయితే వాటిని తొలగించాలని, దోమలు కుట్టకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భవనాలు వినియోగంలో లేకుంటే, ప్రభుత్వ భూముల్లో నిర్మాణ పనులు చేపట్టకపోతే అట్టి ప్రభుత్వ భూములను, భవనాలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్క అధికారి కీలకంగా ఉంటూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు.

